గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 147, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, మంగళవారం - 02- జూలై - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## భారత్ లో కొత్త శిక్షాస్మృతుల అమలు

కొత్త చట్టాలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఏమన్నారంటే...!
దేశంలో ఐపీసీ తదితర పాత చట్టాల తొలగింపు
కొత్త చట్టాలతో నేర విచారణ వేగంగా జరుగుతుందన్న అమిత్ షా
విపక్ష నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని విమర్శలు

ఢిల్లీ: బ్రిటీష్ పాలన నాటి ఐపీసీ, తదితర పాత శిక్షాస్మృతులను తొలగిస్తూ, వాటి స్థానంలో ఎన్డీయే ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చింది. దీనిపై కేంద్ర హోం మంత్రి

2


146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి
## ఆ బిల్లులను ఆమోదించారు..

కొత్త నేర చట్టాలపై ప్రతిపక్షాల ధ్వజం
బుల్డోజర్ జస్టిస్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమన్న ఖర్గే
పార్లమెంట్ లో వాటిని మళ్లీ చర్చకు పెట్టాలని మనీశ్ తివారీ డిమాండ్
కొత్త చట్టాలు కట్, కాపీ, పేస్ట్.. అంటూ చిదంబరం ట్వీట్

# ఈడీ నుంచి 55 గంటల విచారణను ఎదుర్కొన్నా

- మోదీ పాలనలో ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నాయి
- విపక్ష నేతలను ఈడీ, సీబీఐ నేతలతో బెదిరిస్తున్నారని ఆరోపణ
- శివుడి ఎడమ చేతిలో త్రిశూలం ఉంది... హింసకు ప్రతిరూపం కాదు
- ప్రధాని ఇప్పటి వరకు మణిపూర్‌కు వెళ్లలేదని మండిపడిన రాహుల్ గాంధీ
- లోక్ సభలో రాహుల్ గాంధీ ప్రసంగంపై అభ్యంతరం తెలిపిన ప్రధాని మోదీ, అమిత్ షా
- లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- ప్రధాని మోదీ నుంచి ఒక చిరునవ్వును కూడా ఆశించలేం
- విపక్ష నేతతో అత్యంత సీరియస్ గా ఉండాలన్న విషయాన్ని రాజ్యాంగం నేర్పిందన్న మోదీ
- అగ్నివీర్ లకు రాహుల్ క్షమాపణలు చెప్పాలంటూ అమిత్ షా డిమాండ్

ఢిల్లీ: తాను ఈడీ నుంచి 55 గంటల విచారణను ఎదుర్కొన్నానని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. సోమవారం ఆయన లోక్ సభలో మాట్లాడుతూ... భారతదేశ ఆలోచన, రాజ్యాంగంపై దాడిని అడ్డుకుంటామని... తాము రక్షణగా నిలబడతామన్నారు. రాజ్యాంగంపై దాడిని అడ్డుకున్న వ్యక్తులపై దాడి జరుగుతోందని ఆరోపించారు. మోదీ పాలనలో చాలామంది ప్రతిపక్ష నాయకులపై దాడులు జరుగుతున్నాయన్నారు. విపక్ష నేతలను వేధించడం సరికాదన్నారు. అధికారం కంటే నిజం గొప్పదనే విషయం తెలుసుకోవాలని సూచించారు. ప్రతిపక్షంలో ఉన్నందుకు తాను సంతోషంగా ఉన్నానని... గర్విస్తున్నానని వ్యాఖ్యానించారు. అధికార వికేంద్రీకరణ, సంపద వికేంద్రీకరణ, పేదలు, దళితులు, మైనార్టీలపై దౌర్జన్యాన్ని ప్రతిఘటించిన వారిని అణచివేశారని మండిపడ్డారు. ప్రధాని మోదీ ఆదేశాలతోనే తనను విచారణ సంస్థలు విచారించాయన్నారు. ప్రతి మతం కూడా ధైర్యాన్ని బోధిస్తుందన్నారు.




వివరాలు 2లో..

### అందరూ హిందువులే...

అయోధ్య రామమందిర సమయంలో కార్పొరేట్ పెద్దలకు మాత్రమే ఆహ్వానం అందిందని ఆరోపించారు. తన ఎంపీ పదవిని, ఇంటిని లాక్కున్నారని మండిపడ్డారు. విపక్ష నేతలను సీబీఐ, ఈడీలతో బెదిరిస్తున్నారని విమర్శించారు. హిందువులంటే బీజేపీ, ఆరెస్సెస్ మాత్రమే కాదన్నారు. సభలో ఉన్నవారు... బయట ఉన్నవారూ హిందువులేనన్నారు. హిందూ సమాజం అంటే మోదీ ఒక్కరే కాదన్నారు. శివుడి ఎడమ చేతిలో త్రిశూలం ఉంటుందని... అంటే హింసకు ప్రతిరూపం కాదన్నారు. హింసకు ప్రతిరూపమే అయితే కుడిచేతిలో ఉండేదన్నారు. భయం, ద్వేషం, అబద్ధాలను వ్యాప్తి చేయడం హిందుత్వం కాదని మహాత్మాగాంధీ చెప్పారన్నారు. మన పూర్వీకులు అంతా భయాన్ని రూపుమాపడం గురించి మాట్లాడారని... కానీ తమను తాము హిందువులుగా చెప్పుకునే వారు హింస, ద్వేషం, అసత్యమే మాట్లాడుతుంటారని మండిపడ్డారు.

హైకోర్టులో కేసీఆర్‌కు
## భారీ షాక్..

రిట్ పిటిషన్‌ను కొట్టేసిన న్యాయస్థానం..
నర్సింహారెడ్డి కమిషన్‌కు గ్రీన్ సిగ్నల్


2లో

- విద్యుత్తు కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణాలు అక్రమాలు జరిగాయని ప్రభుత్వం ఆరోపణ
- విచారణకు జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఏర్పాటు

పంచాయతీ రాజ్ శాఖలో
### ఎలాంటి అవినీతికి తావుండదు


2లో

- మంత్రిగా జీతం తీసుకోవడానికి మనస్కరించలేదు..!
- కాకినాడ జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం
- పంచాయతీరాజ్ శాఖలో ఖజానా ఖాళీగా ఉందన్న మంత్రి
- అందుకే ఈ నాలుగైదు రోజుల జీతం వదులుకున్నా

తెలంగాణలో స్మార్ట్‌సిటీ మిషన్
## గడువు పొడిగింపు..


2లో

518 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి
కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయి
287 కోట్ల రూపాయలతో చేపట్టిన 22 పనులు

# ఏపీకి ప్రత్యేక హోదాపై బాబు వైఖరి ఏంటో చెప్పాలి

- ఏపీకి హోదాపై చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదు
- రాజధాని లేని రాష్ట్రంగా బీహార్ కంటే వెనకబడి ఉన్నాం
- 15 ఏళ్లు ప్రత్యేక హోదా కావాలని అడిగిన రోజులు గుర్తులేదా
- మోసం చేసిన ప్రధాని మోదీతో
- హోదాపై సంతకం ఎందుకు పెట్టించలేరు

అమరావతి: ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల.. సీఎం చంద్రబాబుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ తీర్మానం చేసి ప్రధాని ముందు డిమాండ్ చేస్తే.. ఏపీకి హోదాపై చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదని విమర్శించారు. మోదీ


వివరాలు 2లో..

ప్రభుత్వంలో కింగ్ మేకర్‌గా ఉన్న బాబు.. హోదాపై ఎందుకు మౌనం వహిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజధాని లేని రాష్ట్రంగా బీహార్

ఈ నెల 4న ఢిల్లీ వెళ్లనున్న ఏపీ సీఎం చంద్రబాబు


2లో

- ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి ఢిల్లీకి చంద్రబాబు
- మోదీ, నిర్మలా సీతారామన్ లను కలిసే అవకాశం
- జూలై 22న కేంద్ర బడ్జెట్!
- రాష్ట్రానికి కేటాయింపులపై కేంద్రం పెద్దలతో చంద్రబాబు చర్చ!

# జూలై4న రాష్ట్రంలో విద్యా సంస్థలు బంద్

### విద్యార్థి సంఘాల పిలుపు

నీట్, నెట్ పరీక్ష పేపర్ లీక్, అవకతవకలను వ్యతిరికేస్తూ, అలాగే విద్యా రంగం సమస్యల పరిష్కరించాలి

ఢిల్లీ: నీట్, నెట్ పరీక్ష పేపర్ లీక్, అవకతవకలను వ్యతిరికేస్తూ, అలాగే విద్యా రంగం సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు జూలై 4న బంద్‌కు పిలుపు ఇచ్చాయి. అలాగే విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేయాలని కోరారు. బంద్ నోటీసు అన్ని విద్యా సంస్థలకు అందజేయనున్నట్లు విద్యార్థి సంఘాల నేతలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్ఓ, ఏఐఎస్ఏ విద్యార్థి సంఘాలు జూలై 4న బంద్‌కు పిలుపు ఇచ్చాయి. ఆ రోజున అందరూ బంద్ పాటించాలని విద్యార్థులను కోరారు. అందుకు విద్యా సంస్థల



వివరాలు 2లో..

యాజమాన్యాలు, ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశాయి. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చాయి. కేజీ టూ పీజీ వరకు అన్ని

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
## సీఎం చంద్రబాబుకు లేఖ

అధికారిక విప్ లు గా బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్ లను నియమించాలన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబుకు ప్రతిపాదన
ఓ ప్రకటనలో తెలిపిన జనసేన పార్టీ



అమరాతి: జనసేన పార్టీ ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, అరవ శ్రీధర్ లను అధికారిక విప్ లు గా నియమించాలని కోరుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ మేరకు జనసేన పార్టీ ఒక ప్రకటనలో వెల్లడించింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన బొమ్మిడి నాయకర్ ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో నరసాపురం స్థానం నుంచి గెలుపొందారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన అరవ శ్రీధర్ రైల్వే కోడూరు అసెంబ్లీ స్థానం నుంచి విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున అధినేత పవన్ కల్యాణ్ సహా మొత్తం 21 మంది పోటీ చేయగా, 21 మంది విజయం సాధించడం విశేషం. పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేశ్ లకు ఏపీ క్యాబినెట్ లో స్థానం దక్కింది.

## 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసి
# ఆ బిల్లులను ఆమోదించారు..

ఢిల్లీ: పార్లమెంట్ ఉభయ సభలలో 146 మంది ప్రతిపక్ష ఎంపీలను బయటకు పంపించి, బలవంతంగా కొత్త నేర చట్టాలకు సంబంధించిన బిల్లులను పాస్ చేశారని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాత చట్టాలను బుల్డోజ్ చేసి ఈ కొత్త చట్టాలను ప్రజలపై రుద్దారని మండిపడ్డారు. బుల్డోజర్ జస్టిస్ ను ప్రతిపక్షాలు ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోవని స్పష్టం చేశారు. ఈమేరకు సోమవారం ఖర్గే దీనిపై ట్వీట్ చేశారు. సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన కొత్త నేర చట్టాలను కేంద్రం బలవంతంగా ప్రజలపై రుద్దిందని విమర్శించారు. గత శీతాకాల సమావేశాలలో 17వ లోక్ సభ కొత్త నేర న్యాయ చట్టాలను ఆమోదించింది. అయితే, ఆ సందర్భంలో పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి. పార్లమెంట్ లో భద్రతా వైఫల్యంపై ఆందోళనకు దిగిన ప్రతిపక్ష సభ్యులను ఇటు స్పీకర్, అటు చైర్మన్ సస్పెండ్ చేశారు. దీంతో 146 మంది ప్రతిపక్ష సభ్యులు సమావేశాలకు దూరమయ్యారు. ఆ సమయంలోనే ఈ మూడు చట్టాలకు సంబంధించిన బిల్లులను పార్లమెంట్ పాస్ చేసింది. దీంతో వీటిని మరోమారు పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి చర్చించాలని కాంగ్రెస్ సీనియర్ నేత మనీశ్ తివారీ డిమాండ్ చేశారు.

కట్, కాపీ, పేస్ట్.. చిదంబరం

నిన్నటి వరకూ అమలులో ఉన్న చట్టాల నుంచి కట్, కాపీ, పేస్ట్ విధానాలతో కొత్త చట్టాలను రూపొందించారని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి చిదంబరం మండిపడ్డారు. ఈమాత్రం దానికి సమయం వృథా చేయడం దేనికని ప్రశ్నించారు. ఉన్న చట్టాలకే కొద్దిపాటి సవరణలు చేస్తే సరిపోయేదని చెప్పారు. కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాలలో 90 నుంచి 99 శాతం పాత చట్టాల్లో ఉన్న విషయమేనని ఆయన తేల్చిచెప్పారు. కొన్ని మార్పులు మాత్రం రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయని చెప్పారు. న్యాయ నిపుణులు, బార్ అసోసియేషన్లు, న్యాయమూర్తులు, న్యాయవాదులు పలు వేదికలపై కొత్త చట్టాల్లోని లోపాలను ఎత్తి చూపినట్లు చెప్పారు.

రాజ్యాంగ విరుద్ధం: టీఎంసీ ఎంపీ

కేంద్రం అమలులోకి తెచ్చిన కొత్త నేర చట్టాలు రాజ్యాంగ విరుద్ధమని, క్రూరమైనవని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రయెన్ అభివర్ణించారు. ఈ కొత్త చట్టాలను పార్లమెంట్ కమిటీ ఏర్పాటు చేసి పరిశీలించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. చట్టాలపై టీఎంసీ అభ్యంతరాలను వివరిస్తూ స్పీకర్ కు వివరణాత్మకంగా లేఖ రాసినట్లు ఓబ్రయెన్ తెలిపారు.

# హైకోర్టులో కేసీఆర్‌కు భారీ షాక్..

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలంటూ కేసీఆర్ పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. గత ప్రభుత్వ హయాంలో చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్ల ఏర్పాటులో అక్రమాలు జరిగాయంటూ వాటిని నిగ్గు తేల్చేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. విచారణ చేపట్టిన కమిషన్ తమ ఎదుట విచారణకు హాజరు కావాలని కేసీఆర్‌ను ఆదేశించింది. అయితే, ఆ సమయంలో తాను ఎన్నికల ప్రచారంలో ఉన్నానని, మరోమారు వస్తానని కమిషన్‌కు లేఖ రాశారు. ఆ తర్వాత విచారణకు హాజరు కాకపోగా, విచారణ కమిషన్ తీరును తప్పుబడుతూ బహిరంగ లేఖ రాశారు. ఆ తర్వాత అసలు కమిషన్ ఏర్పాటే చెల్లుబాటు కాదని, దానిని రద్దు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ దురుద్దేశపూర్వకంగా, ఏకపక్షంగా విచారిస్తోందని, విచారణ పూర్తికాకుండానే మీడియా సమావేశం ఏర్పాటు చేసి కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని చెప్పిందని ఆరోపించారు. కేసీఆర్ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టులో వాడివేడి వాదనలు జరిగాయి. కేసీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఆదిత్య సోంధి వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. వాదనల అనంతరం తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం తాజాగా తీర్పును వెలువరించింది. పిటిషనర్ తరపు న్యాయవాదుల వాదనతో విభేదించిన న్యాయస్థానం కేసీఆర్ పిటిషన్‌ను కొట్టివేసింది. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ తన విచారణను కొనసాగించవచ్చని స్పష్టం చేసింది.

## తెలంగాణలో స్మార్ట్‌సిటీ మిషన్ గడువు పొడిగింపు..

హైదరాబాద్: స్మార్ట్ సిటీ మిషన్‌ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి జూన్‌తో ముగిసింది. తెలంగాణలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్ లో ఇప్పటి వరకు 45 పనులు పూర్తయ్యాయి. 518 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్‌లో 25 పనులు పూర్తయ్యాయి. 287 కోట్ల రూపాయలతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. స్మార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కాకపోవడంతో ప్రజా ప్రయోజనార్థం ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ అన్ని రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఈ లేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తుంది. అందుకే వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని సూచించింది.

## భారత్ లో కొత్త శిక్షాస్మృతుల అమలు

ఢిల్లీ: బ్రిటీష్ పాలన నాటి ఐపీసీ, తదితర పాత శిక్షాస్మృతులను తొలగిస్తూ, వాటి స్థానంలో ఎన్డీయే ప్రభుత్వం కొత్త చట్టాలను తీసుకువచ్చింది. దీనిపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పందించారు. కొత్త చట్టాల ద్వారా న్యాయ విచారణ వేగంగా జరుగుతుందని, బాధితులకు సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. నేర విచారణ నిర్దిష్ట సమయంలో పూర్తయ్యేందుకు కొత్త చట్టాలు ఉపకరిస్తాయని స్పష్టం చేశారు. అయితే, కొత్త న్యాయ చట్టాలపై ప్రతిపక్ష నేతలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని అమిత్ షా విమర్శించారు. భారతీయ న్యాయ సంహిత తదితర చట్టాలపై లోక్ సభలో తొమ్మిదిన్నర గంటలు, రాజ్యసభలో ఆరు గంటల పాటు చర్చించామని తెలిపారు. కొత్త చట్టాలపై మరింత చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అంతేకాకుండా, కొత్త న్యాయ చట్టాలపై అభిప్రాయాలు పంచుకోవాలని ఎంపీలకు లేఖ రాశానని అమిత్ షా వెల్లడించారు.

# ఏపీకి ప్రత్యేక హోదాపై బాబు వైఖరి ఏంటో చెప్పాలి

మొదటి పేజి తరువాయి

రాజధాని లేని రాష్ట్రంగా బీహార్ కంటే వెనకబడి ఉన్నామని మీకు తెలియదా అని నిలదీశారు. 15 ఏళ్లు ప్రత్యేక హోదా కావాలని అడిగిన రోజులు గుర్తులేదా అని మండిపడ్డారు షర్మిల. రాష్ట్ర అభివృద్ధిలో ఏపీ 20 ఏళ్లు వెనకబడిందని చెప్పిన బాబే.. హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసంహరణ అని ఎందుకు అడగడం లేదని ప్రశ్నించారు. మోసం చేసిన ప్రధాని మోదీతో హోదాపై సంతకం ఎందుకు పెట్టించలేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదాపై బాబు వైఖరి ఏంటో చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం దగ్గర హోదా డిమాండ్ పెట్టాలని చంద్రబాబును ఏపీ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. ప్రత్యేక ప్యాకేజీలు కాదు, రాష్ట్ర అభివృద్ధికి హోదా ఒక్కటే మార్గమని గుర్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఏపీలో హింస పెరిగింది
## రాజ్యసభలో ఎంపీ మేడా రఘునాథ్‌రెడ్డి



ఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల అనంతరం హింస పెచ్చరిల్లుతోందని, టీడీపీ శ్రేణులు ప్రణాళికబద్ధంగా దాడులకు పాల్పడుతున్నాయని వైఎస్ఆర్‌సీపీ రాజ్యసభ ఎంపీ మేడా రఘునాథ్‌రెడ్డి అన్నారు. సోమవారం(జులై1) రాజ్యసభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో వైఎస్ఆర్‌సీపీ తరపున రఘునాథ్‌రెడ్డి మాట్లాడారు. 'వైఎస్ఆర్‌సీపీ కాంగ్రెస్ కార్యకర్తలను టార్గెట్ చేసుకుని దాడులు చేస్తున్నారు. వైఎస్ఆర్‌సీపీ అభిమానులు, సానుభూతిపరులపై హింసకు తెగబడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలి. ఏపీలో ప్రజలందరి భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాథమిక హక్కులను పరిరక్షించాలి. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలి. ప్రత్యేక హోదా నిరాకరించడం మా రాజ్యాంగ హక్కులను ఉల్లంఘించడమే. పార్లమెంటులో ఇచ్చిన ప్రత్యేక హోదా వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి. ప్రత్యేక హోదా కోసం వైఎస్‌జగన్ అనేకసార్లు ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక హోదా వల్ల రాయితీలు, నిధులు ఏపీకి వస్తాయి. ఏపీలో మీడియా ఛానల్స్ ను అణిచి వేస్తున్నారు. వైఎస్ జగన్ హయాంలో ఏపీ మారిటైమ్ రంగం చాలా అభివృద్ధి చెందింది. అనేక ఫిషింగ్ హార్బర్లు ఏర్పాటు చేశారు'అని వివరించారు.

# ఈడీ నుంచి 55 గంటలవిచారణను ఎదుర్కొన్నా

మొదటి పేజి తరువాయి

కానీ తమను తాము హిందువులుగా చెప్పుకునే వారు హింస, ద్వేషం, అసత్యమే మాట్లాడుతుంటారని మండిపడ్డారు. అయోధ్యలో బీజేపీని ఓడించడం ద్వారా ఆ రాముడు జన్మించిన భూమి దేశానికి మంచి సందేశాన్ని పంపించిందన్నారు.

కొందరికి ఓ సింబల్ అంటే భయమని... అదే అభయహస్తం అని ఎద్దేవా చేశారు. అయోధ్యలో భూములు లాక్కొని విమానాశ్రయం నిర్మించారని విమర్శించారు. అయోధ్య రామాలయం ప్రారంభం సమయంలో అక్కడి బాధితులు దుఃఖంలో ఉండిపోయారన్నారు. ఆలయ పరిసరాలకు కూడా వారిని రానివ్వలేదన్నారు.

మణిపూర్‌కు వెళ్లండి

ప్రధాని మోదీ ఇప్పటి వరకు మణిపూర్‌కు వెళ్లలేదని విమర్శించారు. మణిపూర్ కూడా మన దేశంలో భాగమేనని వ్యాఖ్యానించారు. మణిపూర్ ఒకసారి వెళ్లాలని సూచించారు. అక్కడి పరిస్థితులు పరిశీలించాలన్నారు. మణిపూర్‌కు ప్రధాని వెళ్లలేదు... హోంమంత్రి కూడా వెళ్లలేదన్నారు. అక్కడి ఘటనలు తన కళ్లముందే ఉన్నాయని వ్యాఖ్యానించారు. తాను పారిపోదల్చుకోలేదని... పోరాడుతానన్నారు. కాగా, సభలో రాహుల్ గాంధీ గురునానక్ ఫొటోను ప్రదర్శించారు. ఫొటోను ప్రదర్శించడం నిషేధమని స్పీకర్ స్పష్టం చేశారు.

లోక్ సభలో రాహుల్ గాంధీ ప్రసంగంపై అభ్యంతరం తెలిపిన ప్రధాని మోదీ, అమిత్ షా



పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ, అయోధ్య, నీట్, భూసమీకరణ, సైన్యంలో అగ్నివీర్ నియామకాలు... ఇలా అనేక అంశాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఏకిపడేశారు. సత్యమేవ జయతే అంటారు... నిజం మాట్లాడితే భయపడతారు అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల సమస్యల గురించి మాట్లాడితే ఈ ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని, మాట్లాడేందుకు ప్రతిపక్ష సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలని అన్నారు. ప్రధాని మోదీ కనీసం విపక్ష నేతను మర్యాదపూర్వకంగా అయినా పలకరించరు, ఆయన నుంచి ఒక చిరునవ్వును కూడా ఆశించలేం అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. విపక్ష నేతతో అత్యంత సీరియస్ గా ఉండాలన్న విషయాన్ని నాకు రాజ్యాంగం నేర్పించింది అని బదులిచ్చారు. అంతేకాదు, రాహుల్ పలు అంశాలపై చేసిన ఆరోపణల పట్ల మోదీ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టారు. అగ్నివీర్ లకు అందే సాయంపై అబద్ధాలు చెప్పకూడదని అన్నారు. అగ్నివీర్ లకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని అమిత్ షా డిమాండ్ చేశారు.

# పంచాయతీ రాజ్ శాఖలో ఎలాంటి అవినీతికి తావుండదు

అమరావతి: ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఊరేగింపులు జరుపుకోవడం తనకు ఇష్టం ఉండదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు పింఛన్లు ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేసుకోవడానికే నేడు నియోజకవర్గానికి వచ్చినట్లు తెలిపారు. ఈమేరకు పిఠాపురం నియోజకవర్గం కాకినాడ జిల్లా గొల్లప్రోలులో సోమవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశాక సభను ఉద్దేశించి ప్రసంగించారు. పిఠాపురం ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని చెప్పారు. ప్రభుత్వంలో తాను కీలక శాఖలు తీసుకున్నానని, వాటి అధ్యయనానికి, అర్థం చేసుకోవడానికి కొంత సమయం పడుతోందని డిప్యూటీ సీఎం చెప్పారు. మాటలు తక్కువ చెప్పి ఎక్కువ పని చేయాలన్నది తన అభిమతమని వివరించారు. పంచాయతీరాజ్ మంత్రిగా జీతం తీసుకుని పనిచేయాలని అనుకున్నా.. కానీ శాఖలో నిధులు లేవని పవన్ కల్యాణ్ చెప్పారు. అందుకే గత నెలకు సంబంధించిన నాలుగైదు రోజుల జీతానికి సంబంధించిన ఫైల్ పై సంతకం పెట్టడానికి మనస్కరించలేదని వివరించారు. తనకు జీతం ఏమీ వద్దని అధికారులకు చెప్పానన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు ఎటు వెళ్లాయో తెలియదని చెప్పారు. ఈ శాఖలో నిధులు లేకున్నా అప్పటి సీఎం మాత్రం రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నాడని విమర్శించారు. ఇదంతా చూశాక ప్రజలకు తాను మాట ఇస్తున్నానని.. పంచాయతీ రాజ్ శాఖలో తనవైపు నుంచి



ఎలాంటి అవినీతికి తావుండదని స్పష్టం చేశారు.

గోదావరి జిల్లాల్లో తాగునీటికి కొరత..

పక్కనే గోదావరి పారుతున్నప్పటికీ గోదావరి జిల్లాల్లో చాలాచోట్ల తాగడానికి మంచినీళ్లు దొరకడంలేదని పవన్ కల్యాణ్ చెప్పారు. జల్‌జీవన్ మిషన్ నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వాటిని ఉపయోగించలేదన్నారు. అడగడమే ఆలస్యంగా కేంద్రం నిధులు ఇచ్చేందుకు రెడీగా ఉన్నప్పటికీ మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. రాబోయే ఐదేళ్లలో అద్భుతాలు చేసి చూపిస్తామని చెప్పను కానీ ప్రభుత్వం జవాబుదారీతనంతో నడుచుకుంటుందని గట్టిగా చెప్పగలనన్నారు. నా దేశం కోసం, నా నేల కోసం పనిచేస్తానని పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసమే తానున్నట్లు స్పష్టం చేశారు. యాత్రలు చేసి, విజయాన్ని గొప్పగా చాటుకోవాలని తనకు లేదన్నారు. మంత్రిగా సంబంధిత శాఖలను తీర్చిదిద్ది, పిఠాపురం నియోజకవర్గంను దేశానికి రోల్ మోడల్ గా అభివృద్ధి చేయాలన్నదే తన ఆకాంక్ష అని చెప్పారు. పనిచేసి మన్ననలు పొందాలని తాను భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు.

డబ్బులు వెనకేసుకోవాలనే కోరిక లేదు..

'నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ప్రతిభను వెలికితీయాలి. విదేశాలకు వెళ్లే వారికి శిక్షణ ఇప్పించి పంపాలి. కాలుష్యంలేని పరిశ్రమలను తీసుకురావాలి. డబ్బులు వెనకేసుకోవాలనే కోరిక లేదు.. నాకు కావాల్సింది ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం మాత్రమే. అన్ని పనులూ చిటికెలో కావు.. కానీ అయ్యేలా పని చేస్తాం. పార్టీకి ఓటేసినా, వేయకపోయినా అర్హత ఉన్న వారందరికీ పింఛన్లు వస్తాయి" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

## గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే..
## ఎమ్మెల్యే సంజయ్‌కు కేటీఆర్ చురకలు



జగిత్యాల : గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చురకలంటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. జగిత్యాలకు పట్టిన శని పోయిందని ఈ నియోజకవర్గ ప్రజలు ఉత్సాహంగా ఉన్నట్లు అనిపిస్తోంది. కొన్ని సందర్భాల్లో కష్టాలు వచ్చినప్పుడు మనషుల విలువ తెలుస్తది. గాలికి గడ్డపారలు కొట్టుకుపోవు. గట్టి నాయకులు కొట్టుకుపోరు. గాలికి కొట్టుకుపోయేది గడ్డిపోచలు మాత్రమే. గడ్డపారల్లాంటి మీరు వెళ్లలేదు.. ఒక గడ్డిపోచ మాత్రమే కొట్టుకుపోయింది అని ఎమ్మెల్యే సంజయ్‌ను ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. కవితక్కతో సహా వేల మంది కష్టపడితే ఆయన ఎమ్మెల్యే అయిండు. ఇప్పుడు ఆ ఎమ్మెల్యే దొంగల్లో కలిసిండు. రేవంత్ రెడ్డి విసిరే ఎంగిలి మెతుకులకు ఆశపడి పోయిండు. ఎమ్మెల్యే బుద్ధి ఇవాళ తెలిసి వచ్చింది. అభివృద్ధి కోసం పోయినా అని సంజయ్ అన్నాడు. జగిత్యాల జిల్లా రద్దు చేస్తా.. మెడికల్, నర్సింగ్ కాలేజీ రద్దు చేస్తా అని రేవంత్ రెడ్డి అన్నందుకు సంజయ్ కాంగ్రెస్‌లోకి వెళ్లిండా..? రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 4500 డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చినందుకు రద్దు చేయమని పోయావా..? ఏ అభివృద్ధి ఆశించి పోయిండు సంజయ్. ఆయన పోయింది ఒక్కదాని కోసం.. ఇయ్యంకుడి బిల్లులు రావాలి.. ఆయన క్రషర్ ఆగొద్దని పోయిండు. సొంత అభివృద్ధి కోసం పోయిండు.. జగిత్యాల అభివృద్ధి కోసం పోలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఈ నెల 4న ఢిల్లీ వెళ్లనున్న ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జులై 4వ తేదీన ఢిల్లీ వెళ్లనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టాక చంద్రబాబుకు ఇదే తొలి ఢిల్లీ పర్యటన. సీఎం చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను కలిసే అవకాశముంది. ఏపీకి కేంద్రం నుంచి సాయంపై చర్చించనున్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి బడ్జెట్ ను జులై 22న ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ఏపీకి తగిన రీతిలో కేటాయింపులు చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రం పెద్దలను కోరనున్నారు. విభజన హామీలు, పోలవరం ప్రాజెక్టు తదితర అంశాలు కూడా చంద్రబాబు ప్రస్తావించే అవకాశాలున్నాయి. ఇప్పటికే ఎన్డీయే భాగస్వామి నితీశ్ కుమార్ బీహార్ కు ప్రత్యేక హోదా డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో, ప్రధానితో చంద్రబాబు భేటీ ఆసక్తి కలిగిస్తోంది. ఏపీకి ప్రత్యేక హోదా అంశం ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న సంగతి తెలిసిందే.

# జూలై4న రాష్ట్రంలో విద్యా సంస్థలు బంద్

మొదటి పేజి తరువాయి

కేజీ టూ పీజీ వరకు అన్ని విద్యా సంస్థలు బంద్‌లో పాల్గొనాలని కోరాయి. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎస్ఐ) అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలో ఎస్ఎఫ్ఐ ఇతర సంఘాలను కలుపుకొని ఈ బంద్ నిర్వహిస్తుంది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఏ) జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో తన అసమర్థత ప్రదర్శించిందని, తీవ్రమైన అవకతవకలు, వ్యత్యాసాలతో నీట్-పీజీ పరీక్షను వాయిదా వేసిందని ఎస్ఎఫ్ఐ నేతలు అశోక్, ప్రసన్న తెలిపారు. జూన్ 4న ప్రకటించిన నీట్-యూజీ పరీక్ష ఫలితాలు పారదర్శకత విరుద్ధంగా, పేపర్ లీక్‌ల ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు.

దాని తరువాత లక్షలాది మంది విద్యార్థులు హాజరైన యూజీసీ నెట్ పరీక్ష పేపర్ లీక్ కారణంగా పరీక్ష తరువాత రద్దు చేశారని, దీంతో వచ్చే వారంలో షెడ్యూల్ చేసే సీఎస్ఐఆర్ నెట్‌ను ఎన్‌టీఏ వాయిదా వేసిందని తెలిపారు. ఈ జాప్యంతో లక్షలాది మంది విద్యార్థులు నష్టం పోతున్నారని విమర్శించారు. అంతేకాకుండా, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఫర్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈ) నేరుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ కింద కూడా పేపర్ లీకేజీలు, అక్రమాలకు సంబంధించిన ఎపిసోడ్‌లను పేర్కొంటూ చివరి నిమిషంలో నీట్-పీజీ ప్రవేశ పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించిందని పేర్కొన్నారు.

సెంట్రల్ యూనివర్శిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ), నీట్ వంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని, కోచింగ్ సెంటర్ల సంస్కృతిని పెంపొందించడాన్ని ప్రోత్సహిస్తున్నాయన్నారు. అట్టడుగు విద్యార్థులకు విద్య అందుబాటులో లేకుండా, భరించలేనిదిగా చేసిందని దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. 'వన్ నేషన్, వన్ ఎగ్జామ్' అనే ముసుగులో మొత్తం పరీక్షా వ్యవస్థ కుప్పకూలిపోయిందని, విద్యార్థుల విద్యా




భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందని విమర్శించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీఎన్ఏ) 25 మంది కంటే తక్కువ శాశ్వత సిబ్బందితో 25 పరీక్షలను నిర్వహిస్తుందని, అందువల్లనే ఇలాంటి ఘటనలు ఉత్పన్నం అవుతున్నాయని విమర్శించారు. ఈ పరిస్థితిని గుర్తించకుండా, మరేదైనా చేస్తే అందుకు కేంద్ర విద్యా శాఖ బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఎన్‌టీఏ, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వైఫల్యానికి పూర్తిగా అసమర్థులు, అసమర్థులైన ఆర్ఎస్ఎస్ సభ్యులతో పని చేయడమే కారణమని విమర్శించారు.

ఉన్నత విద్యలో మాత్రమే కాకుండా, పాఠశాల విద్య పరిస్థితి దారుణంగా ఉందని బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ పాలనలో గత దశాబ్ద కాలంలో సంబంధిత శాఖలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గడం, ఉపాధ్యాయుల కొరత, స్థూల నమోదు నిష్పత్తి తగ్గాయని పేర్కొన్నారు. "2018-19, 2021-22 మధ్య దేశంలో మొత్తం పాఠశాలల సంఖ్య 15,51,000 నుండి 14,89,115కి తగ్గాయి. అంటే 61,885 పాఠశాలలు మూసివేశారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గుదల, మరోవైపు ప్రైవేట్ పాఠశాలల సంఖ్య పెరుగుదల జరుగుతుంది. ఇది అట్టడుగు వర్గాలకు పెద్ద ప్రశ్నగా మారింది" అని అన్నారు. ఈ పరిస్థితిలో దేశంలో విద్య, ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా, రాష్ట్రంలో విద్యా రంగ పరిరక్షణకు భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ జూలై 4న దేశవ్యాప్త బంద్‌కు పిలుపు ఇచ్చిందని, అందులో భాగంగానే రాష్ట్రంలో విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ రోజున విద్యార్థులు తరగతులను బహిష్కరిస్తారని, రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో మార్చ్‌లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ బంద్‌లో విద్యార్థి లోకం పాల్గొనాలని పిలుపు ఇచ్చారు.

బంద్‌కు ఎనిమిది డిమాండ్లు

ఎనిమిది డిమాండ్లపై ఈ బంద్ జరుగుతుంది. ఎన్‌టీఏ వ్యవస్థను రద్దు చేయాలని, దేశంలోని ప్రస్తుత నీట్, యూజీసీ నెట్ అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, ఇటీవలి నెట్, నీట్ పరీక్షలను రాసిన విద్యార్థులు నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని, యూనివర్శిటీల్లో, ఉన్నత విద్యా సంస్థల్లో, రీసెర్చ్ సంస్థల్లో పీహెచ్‌డీ అడ్మిషన్ల కోసం ఇటీవల ఆమోదించిన తప్పనిసరి నెట్ స్కోర్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి.

## కానిస్టేబుల్ పాపారావు కుటుంబానికి స్నేహితులు చేయూత



మానుకోట జిల్లా /జులై(2) (గౌతమ్ న్యూస్): సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్, చేతుల విరీదుగా కుటుంబ సభ్యులకు ఫిక్స్ డిపాసిట్ సంబంధించి పాస్ బుక్ అందజేత. ఇటీవల మానుకోట జిల్లా, గూడూరు మండల కేంద్రంలో లారి ప్రమాదంలో మరణించిన ధనసరి పాపారావు (2018 బ్యాచ్) వారి తోటి సహోద్యోగి కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయానికి వచ్చిన పాపారావు బ్యాచ్ కు చెందిన సిబ్బంది అంతా కలిసి రూ. 2లక్షల 25 వేల రూపాయలు విరాళాలు సేకరించి ఆ కుటుంబానికి తమ వంతు ఆర్థిక భరోసా కల్పించారు. వారు సేకరించిన డబ్బుతో పాపారావు పిల్లల పేరు మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాసిట్ చేయడం జరిగింది. ఈ పాలసీ కు సంబంధించిన పోస్ట్ ఆఫీస్ పాస్ బుక్ ను మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. పాస్ బుక్ తీసుకున్న సంతోషంలో పాపారావు కుటుంబ సభ్యులు సిబ్బంది పాపారావు స్నేహితులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, 2018 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుల్ సిబ్బంది, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎండీ ఎన్.బలరాం నాయక్ ని మర్యాద పూర్వకంగా కలిసిన సేవాలాల్ సేనా వ్యవస్థాపక అధ్యక్షులు

### భూక్యా సంజీవ్ నాయక్



మానుకోట జిల్లా /జులై(2) (గౌతమ్ న్యూస్): సేవాలాల్ సేనా జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ కొత్తగా సింగరేణి సీఎండీ పగ్గాలు చేపట్టిన ఎన్.బలరాం నాయక్ ని పుష్పగుచ్చం అందించి, వారితో మాట్లాడుతు బంజారా జాతి బిడ్డా గా ఉన్నత స్థానంలో మిమ్మల్ని చూసి చాలా సంతోషం కల్గుతుంది, అలాగే సింగరేణిలో అత్యధికంగా గిరిజనులు కార్మికులుగా పని చేస్తున్నారు వారి శ్రేయస్సు కై కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుష్పగుచ్చం అందించిన సేవాలాల్ సేనా రాష్ట్ర కన్వీనర్ సైదా నాయక్, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు బాధవత్ శివప్రసాద్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల పరిహారం!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(2) (గౌతమ్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండల పరిధిలోని శాఖాపూర్ గ్రామానికి చెందిన రైతు నాగరాజు అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం పట్ల మంగళవారం మృతుడు భార్య ఈశ్వరమ్మ పేరుపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి 5,00,000/-(అయిదు లక్షలు రూపాయల) రైతు భీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు,రామన్ గౌడ్,తోమాలపల్లి రాము,రామకృష్ణ,తిరుపయ్య తదితరులు పాల్గొన్నట్లు కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ధ్యారపోగు వెంకటేష్ తెలిపారు,

## కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు ఎంపికలు నిర్వహించిన

### జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె .సంజీవరావు మరియు సిబ్బంది.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /జులై(2) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియం కొత్తగూడెం నందు స్పోర్ట్స్ స్కూల్ లో4వ తరగతిలో ప్రవే శాల కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికలలో సుమారుగా అన్ని మండలాల నుంచి 120 మంది బాల బాలికలు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో వీరందరికీ తొమ్మిది బ్యాటరీ టెస్టులు నిర్వహించడం జరిగినది. ఈ టెస్టులలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి 14 మంది బాలురు 10 మంది బాలికలు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగినది., ఈనెల 9, 10వ తేదీన హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతున్నదని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కే. సంజీవరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఈ టి పి డి సెక్రెటరీ స్టెల్లా మరియు 15 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ ఆర్. ఉదయ్ కుమార్ గారు తిరుమల రావు ,లక్ష్మణ్ ,ఆర్చరీ కోచ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## పోలంపల్లి మునేరు డ్యామ్ కు నిధులు మంజూరు చేయమని ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కలిసిన శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

### ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్



నందిగామ /జులై(2) (గౌతమ్ న్యూస్): జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ పరిధిలో సాగునీరు సరఫరా నిమిత్తం మునేరు పై సుమారు 100 సంవత్సరాలు క్రితం నిర్మించబడిన పోలంపల్లి డ్యాం మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు కొరకు ఈరోజు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాజీ ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వినతి పత్రం అందజేసి మునేరు డ్యాం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టుటకు నిధులు మంజూరు చేసి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు చేయడం జరిగింది

## డాక్టర్స్ డే సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ని సన్మానించిన

### లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బి.నెహ్రూ నాయక్




మానుకోట జిల్లా /జులై(2) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ లయన్స్ క్లబ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఐఎంఏ హాల్ నందు డాక్టర్స్ డే కార్యక్రమని ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బి.నెహ్రూ నాయక్ ల అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ వైద్యులు గార్ల ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చింతా రమేష్ ప్రేమలత దంపతులను లయన్స్ డాక్టర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 24 / 7 నిరంతరం విధులు నిర్వహిస్తూ అవసరార్థులకు సకాలంలో వైద్య సేవలు అందిస్తూ, ప్రత్యక్ష దేవుళ్ళుగా కొనియాడారు. వైద్యం కేవలం వృత్తి మాత్రమే కాదని, సామాజిక సేవకు ప్రామాణికమని అన్నారు. ఇలాంటి వైద్య వృత్తిని ఎంచుకోవడం ఎంతో గర్వకారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ బి.రూప్ లాల్, లయన్ రీజనల్ చైర్మన్ రామసహాయం వెంకట్ రెడ్డి, జోన్ చైర్మన్ రావుల రవి చందర్ రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ అనుమల వెంకటేశ్వర్లు, క్లబ్ కార్యదర్శి చాడ అశోక్ రెడ్డి, అనుమాల సిద్ధార్థ్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఎస్ సురేందర్, కోశాధికారి డాక్టర్ వైదేహి, లయన్స్ పాస్ట్ చైర్మన్ మాధవ పెద్ది వెంకటరెడ్డి, లయన్స్ పరకాల శ్రీనివాస్ రెడ్డి, కొండపల్లి కేశవరావు, పమ్మి సనాతన చారి, లక్ష్మీనారాయణ, ప్రదీప్ రావు, కొండపల్లి కరుణాకర్ రెడ్డి, డాక్టర్లు జగన్మోహన్రావు, అర్జున్ రెడ్డి, దేవి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, ప్రమోద్ రెడ్డి, రంజిత్ రెడ్డి, తల్లాడ సతీష్, బొడ్ల మధుసూదన్ రావు, అనిల్ గుప్తా, సూర్యకుమారి,భారతి, అనిల, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల ,కళాశాలలో విద్య!!

## విద్యాపర్తి గా - వనపర్తి

### వనపర్తి లో ముఖ్యమంత్రి రేవంత్ విద్యాభ్యాసం!!







నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/జులై(2) (గౌతమ్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి 23 జిల్లాల్లో మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఒకప్పటి వనపర్తి నియోజకవర్గం ప్రస్తుతం జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందుకున్నది, 1950 సంవత్సరంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఏకైక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశారు, ఆ తర్వాత 7 వ నిజాం కాలంలో మొట్టమొదటి ఆర్టీసీ బస్సు డిపో వనపర్తి లో ప్రారంభించారు, అప్పటినుంచి వనపర్తి విద్యాపర్తిగా ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాలలో విద్యాపరంగా ఎంతో అభివృద్ధి సాధించింది, వనపర్తి విద్యా చరిత్ర ఒక్కసారి తిరగ రాస్తే అంతులేని అవదులేని చరిత్ర ఇప్పటికి మాయని మరకగా మిగిలిపోయింది, తెలంగాణ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎనుముల రేవంత్ రెడ్డి విద్యాభ్యాసం వనపర్తి ప్రభుత్వ పాఠశాలలో ,వనపర్తి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కొనసాగింది, ఆ రోజుల్లో సమయానికి తిండి లేకపోయినా మిర్చీలు, టిఫిన్, అవసరమైతే ఉపవాసం, పస్తులు ఉన్న రోజుల లో ముఖ్యమంత్రి వనపర్తి లో తన విద్యాభ్యాసాని కొనసాగించారు, చదువులో తెలివితేటల్లో ఆయనకు పెట్టని పేరుగా ఉన్నట్లు ఆయన తో పాటు చదువుకున్న విద్యార్థులు అంటున్నారు, ఆయనకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు అందులో ముగ్గురు ఉపాధ్యాయులు భారతి, విజయలక్ష్మి, మధుసూదన్ శర్మ, అనే ముఖ్యమంత్రికి చదువు విద్యాభ్యాసం నేర్పించిన గురువులు ఇప్పటికీ ఉన్నారు 1980లో ప్రభుత్వ బాలుర



ఉన్నత పాఠశాలలో 8వ తరగతిలో అడ్మిషన్ నెంబర్ 648 పుట్టిన తేదీ 8-11-1967 ప్రకారం అడ్మిషన్ పొందిన ముఖ్యమంత్రి ఏ, రేవంత్ రెడ్డి పదవ తరగతి వరకు అదే పాఠశాలలో విద్యాభ్యాసానికి కొనసాగించారు, 1984 సంవత్సరంలో వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్నత పాఠశాల సమీపంలోనే గల ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో అడ్మిషన్ నెంబర్ 843 ప్రకారం బైపీసీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరిన ఏ,రేవంత్ రెడ్డి తండ్రి పేరు నరసింహారెడ్డి, ప్రకారం పాఠశాల అడ్మిషన్ రికార్డులో స్పష్టంగా కనిపిస్తున్నాయి, పుట్టుమచ్చ ఎడమ పన్నకు పుట్టుమచ్చ ఉన్నట్లు రికార్డుల్లో నమోదయింది, మంగళవారం గౌతమ్ న్యూస్ దినపత్రిక ఛానల్ నాగర్ కర్నూల్ వనపర్తి జిల్లాలకు చెందిన చీఫ్ బ్యూరో పాఠశాలను కళాశాలను సందర్శించి పూర్తి వివరాలు సేకరించారు, అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలం కొండారెడ్డి పల్లెలో ఏ నరసింహారెడ్డి కి జన్మించిన ఏడుగురు సంతానంలో4 వ కుమారుడుగా రేవంత్ రెడ్డి జన్మించారు, మొదటి కుమారుడు భూపాల్ రెడ్డి ,రెండో కుమారుడు కృష్ణారెడ్డి, మూడవ కుమారుడు, తిరుపతిరెడ్డి, నాలుగో కుమారుడు ఆయనని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈనెల రేవంత్ రెడ్డి, ఐదవ కుమారుడు జగన్ రెడ్డి, ఆరవ కుమారుడు, కొండారెడ్డి, ఏడవ కుమారుడుగా కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్తసంబంధం పేగు బంధం అందులో భూపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి అనే అన్నలు అనారోగ్యంతో మరణించారు, ఏ రేవంత్ రెడ్డి తండ్రి పేరు నరసింహారెడ్డి గా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వనపర్తి లో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వనపర్తిలో అడ్మిషన్ రికార్డులో మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ,రేవంత్ రెడ్డి పేరు చిరునామా పుట్టుమచ్చలు పుట్టిన తేదీ దర్శనమిస్తున్నాయి, వనపర్తి జిల్లా ఒకనాటి నియోజకవర్గం అయినప్పటికీ ఆనాడే అంచలంచెలుగా విద్యా పరంగా వ్యాపార పరంగా ఎంతో ప్రాధాన్యత సంచరించుకున్నది, అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన విద్యార్థులు వనపర్తిలో విద్యను అభ్యసించారు, అందులో ప్రధానంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో, కళాశాలలో చదువుకున్న ఎంతోమంది వివిధ స్థాయిలో



ఉద్యోగాలు పొందినప్పటికీ, అందులో ఏకైక వ్యక్తిగా "అన్నా రేవంత్ అన్న నీ మాటే తుపాకీరన్న"అనే పాటను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నారు,తెలంగాణ ముద్దుబిడ్డ కష్టజీవి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్న వ్యక్తిగా అనుభవించిన నాయకునిగా విద్యార్థి దశ నుంచే ఆయన కు రాజకీయ లక్షణాలు విద్యను నేర్చుకున్న వ్యక్తిగా చదువులో అలుపెరుగని విద్యార్థిగా తెలివితేటలతో ఆయన చదువు పైన ప్రత్యేక శ్రద్ధ చూపించాడని అప్పటి పూర్వ విద్యార్థులు అంటున్నారు, ఆ రోజు వనపర్తి లో విద్యను అభ్యసించి ఈ రాష్ట్రానికి రెండో ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి వనపర్తి జిల్లాకు ఎంతో పేరు ప్రతిష్టలు ఉన్నాయని స్వయంగా ముఖ్యమంత్రి గతంలో వనపర్తి లో పర్యటించిన సందర్భంగా పదేపదే ఆయన చిరునాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు, ముఖ్యమంత్రి కాకముందు అనేక కార్యక్రమాలలో మాజీ మంత్రి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశాలలో రేవంత్ రెడ్డి పదే పదే వనపర్తికి తనకున్న అవినాభావ సంబంధం గుర్తు చేశారు,ఈ రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా



పరిష్కరిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతులకు రైతు భరోసానిధులు, రైతులకు రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్తు, నెలకు 2,500 మహిళలకు ఇవ్వడంలో ముఖ్యమంత్రి కంకణం కట్టుకొని కష్టజీవిగా అనుభవించిన వ్యక్తిగా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఆయన సేవలో ఈ ప్రాంతప్రజలు భాగం పంచుకుంటామని హామీ



ఇస్తున్నారు, వనపర్తి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చదువుకున్న పాఠశాల ,కళాశాల తో పాటు ఒకనాటి పూర్వ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనానికి నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని కళాశాల భవనం రోజురోజుకు శిథిలావస్థకు చేరుకున్నదని పాలిటెక్నిక్ కళాశాల భవన మరమ్మతులతోపాటు వనపర్తి లో అభివృద్ధి పనుల కోసం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి నిధులనుంచి మంజూరు చేసి అభివృద్ధి చేయాలని ఈ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు, ముఖ్యమంత్రికి ఈ జిల్లా ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలియజేస్తున్నారు,

## శంషాబాద్ తొండుపల్లిలో పదో వార్డులో సిసి రోడ్లను పరిశీలించిన సుష్మ మహేందర్ రెడ్డి



శంషాబాద్ /జులై(2) (గౌతమ్ న్యూస్): శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి 10 వార్డు లో సిసి రోడ్లను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ ఎం డి ఏ సహాయ నిధి పనులకు 89 లక్షలు 90000 నిధులతో పనులను చేపట్టినట్లు వారు పేర్కొన్నారు ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ సహకారంతో పనులను కొనసాగిస్తున్నామని అన్నారు. శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి వారు అధికారులకు సూచన ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణం పదో వార్డులో అంతర్గత రోడ్ల నిర్మాణానికి గత ప్రభుత్వం సిసి రోడ్లు మంజూరు చేసిందని తెలిపారు పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని చేపడుతుందని ప్రతి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు .ఈ కార్యక్రమంలో సుష్మ మహేందర్ రెడ్డి. నార్సింగ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడల వెంకటేష్ గౌడ్. స్థానిక కౌన్సిలర్ పెదిరిపాటి రాణి యాదయ్య గౌడ్. ప్రవీణ్ గౌడ్. మాజీ సర్పంచ్ బక్క రత్నం. మంద రవి. రాచమల్ల నరసింహ. టిల్లు. కే కృష్ణ. బాలరాజ్



## రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్ క్యాలెండర్ విడుదల చేయాలి

### కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువకులకు మోసం చేస్తుంది

### మదన్ నాయక్ ఎంపీటీసీ, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి



మానుకోట జిల్లా /**జులై(2) (గౌతమ్ న్యూస్):** బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ ఆదేశాల మేరకు నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని మానుకోట తహసిల్దార్ కి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంపత్, బీజేవైఎం నాయకులతో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీటీసీ, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఒకే సమయంలో రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని, ఈరోజు ఉద్యోగం నియామకాలు చేపట్టడం లేదని నిరుద్యోగ యువత ఆమరణ నిరాసన దీక్షలు చేపడతా ఉంటే అధికారంలో ఉన్న ఈ కాంగ్రెస్ పార్టీ మాత్రం దున్నపోతు మీద వర్షం పడ్డట్టు వ్యవరిస్తా ఉన్నది. నాడు అధికారంలో లేనప్పుడు నిరుద్యోగుల కోసం ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ ఈరోజు నిరుద్యోలను నిండా ముంచడం చాలా దౌర్భాగ్యమైన విషయమని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే ఉద్యోగ నియామకాలను చేపట్టి నిరుద్యోగులకు న్యాయం చేయాలి లేని పక్షంలో భారతీయ జనతా యువ మోర్చా రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్ రాయుడు, మాజీ కౌన్సలర్ వెన్నమల్ల అజయ్, బాలు, ప్రశాంత్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

### 10 రోజుల్లో పెండింగ్ ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేసేలా కార్యాచరణ.



ఏటూరునాగారం(ములుగు)/**జులై(2) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాల అభివృద్ధి పనుల పురోగతిపై మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 244 ఎంపిక చేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 231 పాఠశాలల్లో పనులు పూర్తి ఐనవని, మిగిలిన 9 ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా 10 రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తే వెంటనే బిల్లులు చెల్లింపు చేయడం జరుగుతుందని అన్నారు. జూలై 10 నాటికి ప్రతి ప్రభుత్వ పాఠశాల సంపూర్ణంగా సన్నద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు పరిశీలించి ధృవీకరించాలని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. పనుల ప్రారంభంలోనే సరిపడ నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలని పనులు ప్రారంభించిన తదుపరి నిధులు సరిపోవడం లేదని, అదనపు నిధులు కావాలని ప్రతిపాదనలు సమర్పించడం పై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మనం చేసిన పనులు మరో 10సంవత్సరాల వరకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, పంచాయతి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రమ్, డి ఈ ఎడ్యుకేషన్ అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే సందర్భంగా

## సబ్ సెంటర్లను సందర్శించిన

### డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్



మానుకోట జిల్లా /**జులై(2) (గౌతమ్ న్యూస్):** సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మల్యాల పరిధిలోని సోమ్లా తండా, జంగిలిగొండ, ఆరోగ్య ఆయుష్మాన్ మందిరాలను సందర్శించి, మాట్లాడుతూ విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే పురస్కరించుకొని, గర్భిణీ స్త్రీలు అందరికీ పోషకాహారము, రక్తహీనత ఉన్న పిల్లలను, గుర్తించి హయ్యర్ సెంటర్స్ కి పంపించాలని, వ్యాధి నిరోధక టీకాలు 100% అయ్యేలాగా అవగాహన కల్పించాలని, సాధారణ ప్రసవాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరపాలని, అదేవిధంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులను ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా చికెన్, గునియా, ఫైలేరియా వ్యాధులు సంభవించునని, అందుకు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సబ్ సెంటర్లో ఉన్న రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణా అర్జున్ రావు, వడ్డెబోయిన శ్రీనివాస్, ఎంపీటీసీ భూక్యా రాంచందర్ నాయక్, అంగన్వాడి సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్లు, సరితా, ఏఎన్ఎం, పద్మ, కైలా, స్రవంతి పాల్గొనడం జరిగింది.

## నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చెయ్యాలి

### తాసీల్ధార్ కి వినతి పత్రం అందించిన బిజెపి యువ మెర్చ మండల అధ్యక్షుడు రాకేష్.



ఏటూరునాగారం/**జులై(2) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: నీళ్లు, నిధులు నియామకాలు అంటూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుండి నేటి వరకు నియామకాల విషయంలో నిరుద్యోగులు మోసానికి గురవుతున్నారని జగమేరిగిన సత్యం ,గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మొండిచేయి చూపెట్టి నట్లుగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో నడుస్తూ హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తుందని మండల యువ మెర్చ నాయకుడు పెయ్యాల రాకేష్ ఆవేదన వ్యక్తం చేశాడు.తెలంగాణ నిరుద్యోగుల తరుపున బీజే వై ఎం ఎల్లప్పుడూ పోరాడుతుందని పార్టీ కార్యకర్తల తో కలిసి ఏటూరునాగారం తాసీల్ధార్ కి వినతి పత్రం అందచేశారు.ఉద్యోగ నోటిఫికేషన్ విషయంలో కనీసం స్పందించని ప్రభుత్వంనిరుద్యోగుల పట్ల కాలయాపన చేస్తుందని అతి త్వరలోనే నిరుద్యోగ సమస్యల మీద జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వెంటనే గ్రూప్ 1,2,3 అదనపు పోస్టుల వివరాలు తెలపాలని,25 వేల ఉపాధ్యాయుల పోస్టులు మెగా డిఎస్సి తో నిర్వహించాలని, పోలీస్ ఉద్యోగ నియామకాలు చేపట్టి అన్ని వర్గాల నిరుద్యోగులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ని విడుదల చేసి ఉద్యోగ ఖాళీల వివరాలు తెలుపాలని అన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో మండల బిజెపి అధ్యక్షుడు గాడిచర్ల రాజశేఖర్,జిల్లా ఎస్సి సెల్ మెర్చ అధ్యక్షుడు వావిలాలజనార్దన్,ఓబీసీ జిల్లా ఉపాధ్యాక్షుడు గడ్డం సత్యం,ఓబీసీ మండల ప్రధాన కార్యదర్శి అజిత్,యువ మెర్చ సభ్యులు పవన్ కళ్యాణ్, కొండల్, రాజు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్!!

## 3035 పోస్టుల కు అనుపతి!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో/**జులై(2) (గౌతమ్ న్యూస్):** తెలంగాణ టీజీఎస్ఆర్టిసి సంస్థ లో ఎన్నో సంవత్సరాల నుంచి ఉద్యోగాల పరిస్థితి లేక ఆర్టీసీలో కార్మికులకు పని భారం సకాలంలో ప్రయాణికులను చేరవేయడంలో బస్సులు చాలీచాలగా అవస్థలు పడుతున్న తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్ఆర్టిసి సంస్థల లో 3,035 కొత్త ఉద్యోగాల పరిస్థితి అనుమతిస్తూ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల నిరుద్యోగులలో ఆశలు చిగురించాయి, ఇటీవల




ఆర్టీసీ సంస్థలు ఉద్యోగాల పరిస్థితి తో పాటు ఆర్టీసీ బస్సుల కొనుగోలు అంశంపై గౌతం న్యూస్ దినపత్రిక ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన విషయం అందరికి తెలిసిందే, ఈ సందర్భంలో రాష్ట్రంలో ప్రజా రోడ్డు రవాణా సంస్థ అష్ట కష్టాల్లో నెట్టుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆర్టీసీ కార్మికుల్లో మరోపక్క నిరుద్యోగులు సంతోషం పట్టలేక పోతుంది, ఇటీవల ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆర్టీసీలో బస్సుల కొరత వల్ల సిబ్బంది కొరత వల్ల ప్రతినిత్యం ఏ బస్సు చూసిన మహిళలతో నిండుకొని వేలాడుతూ ప్రయాణిస్తున్న సందర్భాలలో ప్రభుత్వం గుర్తించి మహాలక్ష్మి పథకం సంపూర్ణంగా విజయవంతం



కావడానికి మహిళలకు ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొత్త ఆర్టీసీ బస్సులతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని గత కొన్ని రోజుల నుంచి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ ఎన్నికల సందర్భంగా ఉద్యోగల భర్తీ చేపట్ట లేకపోయింది, కొత్తగా భర్తీ చేస్తున్న ఉద్యోగాలలో 2000 మంది ఆర్టీసీ డ్రైవర్లు 743 శ్రామిక్ పోస్టులతో పాటు 114 డిప్యూటీ సూపర్డెంట్ మెకానిక్ 84 డిప్యూటీ సూపర్డెంట్ ట్రాఫిక్, 25 పోస్టులు డిపో మేనేజర్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ 23 అసిస్టెంట్ ఇంజనీరింగ్ సివిల్ పోస్టులతో పాటు, 15 పోస్టులు అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీరింగ్, 11 ఉద్యోగాలు సెక్షన్ ఆఫీసర్ సివిల్, 7 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు అనుమతిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది, ప్రజారామాన వ్యవస్థను గాడిలో పెట్టడానికి ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో ఆర్టీసీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉద్యోగాల పత్తి చేపట్టడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో ప్రయాణికులు ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, దాదాపు 30 సంవత్సరాల కాలం నుంచి ఆర్టీసీ సంస్థలు ఏ ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేని ప్రభుత్వాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట




ప్రకారం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తూ ఇతరులకు కూడా ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయడంలో ముందుకు రావడం విశేషం, ఈ ఉద్యోగాల స్వార్థమైన త్వరగా భర్తీ చేయాలని స్పష్టంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది, ఉద్యోగాల పరిస్థితి ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ యుద్ధ ప్రాతిపదిక చేపట్టాలని పలువురు నిరుద్యోగులు కోరుతున్నారు,

## చనిపోయిన కుమారుని జన్మదినం

## 100 మందికి అన్నదానం, 75 వేల రూపాయల ఫ్రీజర్ బహుకరణ చేసి మానవత్వం చాటుకున్న పుణ్య తల్లి దండ్రులు.

ఏటూరునాగారం(ములుగు)/**జులై(2) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: పది రూపాయలు దానం చెయ్యాలంటేనే ముందుకు రాని మనసులు, కానీ పరిమితికి మించి ఖర్చులు ఉన్నతి కుటుంబాల్లో ఇంట్లో ఎవరిదైన పుట్టిన రోజు జరుపుకుంటేనే ఎంతో




ఆర్భాటం, లెక్కకు మించి ఖర్చులు, దుస్తులకు పార్టీలు బిర్యానీ, చుక్కముక్క అలాంటిది ములుగు మండల కేంద్రానికి చెందిన పైడిమల్ల సునీల్,కవిత ల ముద్దుల కొడుకు గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో జ్వరం తో ఆకస్మికంగా మరణించాడు. చేతికందిన కొడుకు మరణించాడన్న వార్త ఆ కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచింది, కన్నా పేగు తల్లాడిల్లింది, తండ్రి గుండె కన్నీటి చేరువయ్యింది. అయిన తన కుటుంబనికి మిగిలిల్చిన ఈ బాధను దిగమింగడానికి ,కొలకోడానికి కొన్ని నెలల సమయం పట్టింది అయిన తన జ్ఞాపకాలు శాశ్వతంగా ఉండిపోవాలని, ఆ కొడుకు ఏ




లోకాన ఉన్న అతనికి అందరి దీవెనలు అంది శాంతి చేకూరాలని కొంతమందికి అయిన సాయం చెయ్యాలనే తపనతో మరణించిన కొడుకు పుట్టిన రోజును మరో నలుగురికి సాయపడేలా అందరి ఆశీస్సులు పొందేలా పేద ప్రజలకు ఉపయోగ పడేలా ములుగు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి 75 వేల రూపాయలు విలువ చేసే ఫ్రీజర్ ని వారి కుమారుడు రమణ కుమార్ పెరు మీదుగా జ్ఞాపకార్థం చేశారు. అలాగే ఆసుపత్రిలో చేరిన 100 మంది రోగులకు పుట్టిన రోజు సందర్భంగా 100 మందికి అన్నదానం చేసి పండ్లను అందించారు.ఒక పక్క కుమారుని మరణ వార్తతో తల్లడిల్లుతో, అతని పుట్టినరోజున అన్నదానం చేసి ఆకలి తీర్చిన ఆ పుణ్య తల్లి దండ్రులకు,కుమారుడు రమణ కుమారు ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఉన్నతి అధికారులతో పాటు రమణ కుమార్ తల్లి దండ్రులు, బాబాయ్ ,పిన్ని



అనిల్ కుమార్, శోభరాణి అతని సోదరులు భారత్ కుమార్,రంజిత్, అఖిల్,రవితేజ స్నేహితులు పాల్గొన్నారు.

# వరద నీటిపై అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

## అధికారులు అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలి.

ఏటూరునాగారం(కన్నాయిగూడెం)/**జులై(2) (గౌతమ్ న్యూస్):** ములుగు జిల్లా స్టాపర్: వరదల సమయంలో రెండు మూడు రోజులు చాలా అప్రమత్తంగా ఉండాలి. గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించాలి. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అధికారులు వరద నీటిపై ఎప్పటికప్పుడు



సమాచారం అందిస్తూ, అప్రమత్తంగా ఉంటూ పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కన్నాయిగూడెం ఎం.పి. డి. ఓ. కార్యాలయంలో వన మహోత్సవం లో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మొక్కను నాటి నీళ్ళు పోశారు. అనంతరం మండల విద్య వనరుల కేంద్రం లో మండల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి మండలం లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ లో పెద్ద ఎత్తున మొక్కలను నాటి" వన మహోత్సవం" కార్యక్రమం విజయవంతం చెయ్యాలని అధికారులకు సూచించారు. మేడిగడ్డ అన్నారం బ్యారేజీలలో గోదావరి నది వరద నీటిని నిలువ చేసే అవకాశం లేకపోవడంతో ఈ వర్షాకాలంలో నేరుగా దాని ప్రభావం సమ్మక్క సారలమ్మ ( తుపాకులగూడెం బ్యారేజ్) పై ఉంటుంది. కాబట్టి స్థానిక అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి నది వరద నీటిని పర్యవేక్షిస్తూ




అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వరద నీటిపై ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని ఆదేశించారు. ముంపు ప్రాంతాలలోని ప్రజలను తరలించడం కోసం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాల్లో



మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. ఎలాంటి ప్రాణా హాని లేకుండా అధికారులు సమయ సందర్భాన్ని బట్టి సమయస్ఫూర్తి ప్రదర్శించాలన్నారు. వర్షాకాలంలో యువకులు అత్యుత్సాహం ప్రదర్శించి వరద ప్రవాహంలో నుంచి వాగులు దాటే ప్రయత్నం చేస్తూ ఉంటారని ఇలాంటి ప్రయత్నాలు ఎవరు చేయకుండా వాగుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని , అదేవిధంగా వర్షంలో వాగులు చెరువులు కుంటలు మత్తడి పారుతుంటే సోషల్ మీడియాలో రీల్స్ పెట్టాలని ఉద్దేశంతో చాలామంది అత్యుత్సాహం ప్రదర్శిస్తుంటారని ఆ సమయంలోనే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది, కాబట్టి అలా ఎవరు చేయకూడదని యువతకు సూచించారు. వరదలు సంభవిస్తే వెంటనే లోతట్టు ప్రాంతాల నుంచి ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించాలని అన్నారు. ఇప్పటికే జిల్లాలో నాలుగు బోట్స్ సిద్ధంగా ఉన్నాయని, అదనంగా మరో రెండు బోట్స్ కు తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. గర్భిణీ స్త్రీలను, వృద్ధులను సురక్షిత ప్రాంతాలకు ముందుగా తరలించుటకు ఇప్పటికే వైద్య అధికారులకు ఐసిడిఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు ఎంతమంది పిల్లలు వస్తున్నారు, ఎంతమందికి పౌష్టిక ఆహారం అందిస్తున్నారు అనే వివరాలు నమోదు చేసుకోవాలని అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలకు త్వరలోనే ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. కన్నాయిగూడెం మండలానికి కేటాయించిన బ్యాంక్ ప్రస్తుతం ఏటూర్ నాగారంలో ఉందని ఆ బ్యాంక్ కన్నాయిగూడెం మండలంలో ఏర్పాటు చేస్తే, ఇక్కడ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామ ప్రజలు తెలుపగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ బ్యాంక్ కోసం అనుకూలమైన భవనాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయో వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్ తుపాకుల గూడెం బ్యారేజ్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా బ్యారేజ్ కు 59 గేట్లు ఉన్నవని, కేపాసిటి 6.94 టి ఎంసి, ప్రస్తుతం 32 గేట్లు ఒపెన్ చేయనైనదని 0.76 టి ఎం సి వాటర్ ఫ్లో అవుతుందని ఇర్రిగేషన్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం ముప్పన పల్లి గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవనం నిర్మాణ పనులను కలెక్టర్ పర్శిలించారు. అనంతరం కొత్తూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను, బంగారుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిల్లలకు ఏకరూప దుస్తులు అదాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, పాఠ్యపుస్తకాలు వచ్చాయా వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం. పి పి సమ్మక్క, వై ఎస్ ఎం పి పి భాస్కర్, మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, తహసిల్దార్ సలీం, ఎం పి డి ఓ అనిత, ఇంజనీరింగ్ అధికారులు, ఎం పి ఓ, ఎం ఈ ఓ, సిడి పి ఓ, ఏ ఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ జులై 5 నుండి ఉద్యమ బాట

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు కార్మిక సంఘం ( ఏఐటీయుసి) పిలుపు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/**జులై(2) (గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శేషగిరి భవన్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సింగరేణి బొగ్గు బ్లాక్ లను వేలంపాట నుండి మినహాయించి సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ జూలై 5 న సింగరేణి వ్యాప్తంగా అన్ని కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించి మెమోరండం ఇవ్వనున్నట్లు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ( ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య పాల్గొని మాట్లాడుతూ బొగ్గు గనుల వేలం పాటను వ్యతిరేకిస్తూ జూలై 5న తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి బందుకు పిలుపునిస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా 6వ తేదీ నుండి 12 తేదీ వరకు కొత్తగూడెం ఏరియా ,కొత్తగూడెం కార్పొరేట్ ఆధ్వర్యంలో సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా జులై 15 న హైదరాబాదులో జరి జరిగే వేలం పాట వద్ద అన్ని కార్మిక సంఘాల నాయకులతో కలిసి ధర్నా నిర్వహించి ఐక్య కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గనిగల వీరస్వామి కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టి కొండ మల్లికార్జునరావు కార్పొరేట్ కార్యదర్శి రమణ మూర్తి నాయకులు జక్కుల గట్టయ్య, కె. రాములు, కిష్టఫర్ ,హుమాయున్, ఎస్. నాగేశ్వరరావు, సందెబోయిన శ్రీనివాస్ ,సావటి స్వామి, ఉర్సు శివ దర్శన్ ,బండారి మల్లయ్య, ఈ. అనిల్ ,సురేందర్ ,బొట్ల లక్ష్మణ్ వసంత మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకి న్యాయం చేయాలి

### పోస్టులు పెంచి సన్నద్ధతకు సమయం ఇవ్వాలి

### అడ్డగూడూరు తహసీల్దార్ కి వినతిపత్రం అందేసిన బీజేవైఎం



అడ్డగూడూరు మండలం/**జులై(2) (గౌతమ్ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 1 మెయిన్స్ కి 1:100 చెయాలని... గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టులు పెంచాలని బీజేవైఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల బీజేవైఎం అధ్యక్షుడు గోలి సుమన్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందించారు. ఇటీవల టెట్ లో అర్హత సాధించిన వారికి న్యాయం చేయాలని, డీఎస్సీ వాయిదా వేసి 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని కోరారు. ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని, ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆపబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రాచకొండ సతీశ్, నాగరాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిమెట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఆల చిన్న సైదమ్మ ఆధ్వర్యంలో పెన్షన్ల కార్యక్రమం పంపిణీ చేయడం జరిగినది



నందిగామ /**జులై(2) (గౌతమ్ న్యూస్):** గుడిమెట్ల గ్రామపంచాయతీ శివారు గ్రామాలైన రామన్నపేట లక్ష్మీపురం గ్రామాలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు నందిగామ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య ఆదేశానుసారం గుడిమెట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఆల చిన్న సైదమ్మ ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ గుడిమెట్ల గ్రామపంచాయతీ సర్పంచ్ ఆల చిన్న సైదమ్మ ఆధ్వర్యంలోఅధ్యక్షులు మరియు కార్యకర్తలు మరియు జనసేన బిజెపి పార్టీల కార్యకర్తలు కలిసి పెన్షన్ల కార్యక్రమం పంపిణీ చేయడం జరిగినది

## అబ్బాయి పాలెం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



మరిపెడ /జులై(2) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెల్లి రఘువీరారెడ్డి మండల సీనియర్ నాయకుడు యుగంధర్ రెడ్డి మరిపెడ టౌన్ అధ్యక్షుడు తాజుద్దీన్ గంగన్న ముఖ్య కార్యకర్తలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొనడం

## సియం రేవంత్ రెడ్డికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడి బహిరంగ లేఖ



బయ్యారం/**జులై(2) (గౌతమ్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకొని ఏడు నెలలు గడిచినది,అయినా ఇంకా తెలంగాణ ప్రజలకు కెసిఆర్ ఆసరా పింఛనే వస్తున్నది,మరి మీ ఇందిరమ్మ భరోసా ఎటుపోయినదో కనబడుట లేదు,పక్క రాష్ట్రంలో జూన్ 4వ తారీఖు ప్రభుత్వం ఏర్పడితే జులై ఫస్ట్ కి వాళ్ళ ఎన్టీఆర్ భరోసా మూడు నెలల బకాయిలు కలుపుకొని అందించారు,మరి మీరు డిసెంబర్ 9వ తారీఖున ఇస్తానన్న భరోసా డబ్బులు 4000 ఇంకా రాలేదు,ఇప్పటికైనా అధికార మత్తు వీడి ప్రజలకు రావాల్సిన ఏడు నెలల భరోసా బకాయిలు,ఈ నెల 4000 వేలు, మొత్తం కలుపుకొని 18 వేల రూపాయలను ఈ నెలలోనే ఇచ్చి మీ యొక్క నిజాయితీని నిరూపించుకోగలరు.అదే విధంగా విద్యార్థి లోకం మెడ మీద కత్తి లాగా ఉన్న నీట్ ప్రవేశ పరీక్ష పత్రాల లీకు సందిగ్ధతకు తమ ప్రభుత్వం వివరణ ఇచ్చి,అదే విధంగా మన తెలంగాణలో ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించినది, కావున మన విద్యార్థులకు అవకాశాలకు కొదవలేదు,కావున మన తెలంగాణ రాష్ట్రము ను నీట్ ప్రవేశ పరీక్ష నుంచి మినహాయింపు కోరుతూ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి మన విద్యార్థుల భవిష్యత్తుకు సహకరించగలరని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాతా గణేష్ లేఖలో పేర్కొన్నారు.

# గోర్ బోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలని

### లంబాడిల రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్



మానుకోట జిల్లా /**జులై(2) (గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ బాధ్యులు భూక్యా ధోని నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ చేసారు. లంబాడి హక్కుల పోరాట సంఘం (ఎల్.హెచ్.పి.ఎస్) ఆధ్వర్యంలో జులై 13,14 తేదీలలో జరిగే రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని మంగళవారం పట్టణ కేంద్రంలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి ధోని నాయక్ అధ్యక్షతన ఏర్పాటైన ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ పాల్గొని వారి చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా దేశంలో, రాష్ట్రంలో లంబాడిల పై, గిరిజనులపై, దళితులపై దాడులు ఆగడం లేదని, హక్కుల కోసం ఉద్యమించాల్సిన అవసరం ఎంతో వుందని, మా తండాలో మా రాజ్యం రావాలని ఎల్.హెచ్.పి.ఎస్ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా తండాలను గ్రామపంచాయతీలుగా సాధించుకున్నామని, కానీ తండాల అభివృద్ధి ఏమాత్రం నోచుకోలేదని అవేదన వ్యక్తం చేశారు, తండాలో అభివృద్ధి చెందాలంటే ప్రతి తండాకు కోటి రూపాయలు నిధులు కేటాయించి, రెవెన్యూ గ్రామపంచాయతీలో గుర్తించాలని, గోర్ బోలి భాషను రాజ్యాంగంలో చేర్చాలని, దేశంలో ఎస్సీ ఎస్టీ చట్టాలను పకడ్బందీ అమలు చేయాలని, గిరిజన దళితులపై జరుగుతున్న దాడులపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలని కోరారు, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్రంలో లంబాడీల ఓట్లు ద్వారా ప్రభుత్వాలు ఏర్పాటవుతున్నాయి తప్ప, లంబాడీలను గుర్తించడంలో సముచిత స్థానం కల్పించడంలో విఫలమవుతున్నారని తెలిపారు. అందుకోసమే రాజ్యాధికారం రావాలంటే లంబాడీలు చైతన్యవంతం కావాలని, వారికి రాజకీయ శిక్షణ తరగతుల అవసరమని భీమా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పిఎస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన సలహాదారుడు బానోత్ విష్ణు నాయక్, ఇల్లందు నియోజకవర్గ నాయకులు గుగులోతు గణేష్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షుడు శివ వర్మ నాయక్, పార్లమెంట్ ఇంఛార్జి రాందాస్ నాయక్, డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మంగిలాల్ నాయక్, వీరన్న నాయక్, సోమ్లు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జులై 9న సీత్ల పండుగను ఒకేరోజున జరుపి జాతి ఐక్యతను చాటుదాం

### పెద్ద పూసల కార్తె మొదటి మంగళవారం రోజున శీతల పండుగ



మానుకోట జిల్లా /**జులై(2) (గౌతమ్ న్యూస్):** మంగళవారం మానుకోట జిల్లా కేంద్రంలో డాక్టర్ స్ట్రీట్ నందు డాక్టర్ నెహ్రూ రాథోడ్ ఇంటి వద్ద జరిగిన సేవలాల్ సేన రాష్ట్ర, జిల్లా కమిటీ సమావేశం నందు సేవాలాల్ సేన రాష్ట్ర కో–కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిధులుగా పాల్గొన్న డాక్టర్ నెహ్రూ రాథోడ్ మాట్లాడుతూ గోర్ బంజారాల పవిత్రమైన మొట్టమొదటి పండుగ శిత్ల పండుగను ఒకేసారి నిర్వహించాలని, గత 15 సంవత్సరాలుగా సేవాలాల్ సేన మరియు కుల పెద్దలు అన్ని సంఘాలను కలుపుకొని, పెద్ద పూసల కార్తె మొదటి మంగళవారం రోజున అందరం ఒకేసారి జరుపుకొని జాతి ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం ఘనంగా జరుపుకుంటాము అలాగే



ఈ సంవత్సరం కూడా కుల పెద్దలు ప్రజాప్రతినిధులు అన్ని సంఘాల నాయకులు గోరు బంజారా ప్రజలందరూ కూడా తమతమ తండాల్లో అందరికీ విషయాన్ని తెలియజేసి అందరం ఒకేసారి జరుపుకునేలాగా బాధ్యత వహించాలని, అలా నిర్వహిస్తే ప్రభుత్వం నుంచి గుర్తింపు సెలవు కోరే అవకాశం ఉన్నదని అందరూ ఒకేసారి నిర్వహించాలని అన్నారు. పశు సంపద బాగుండాలని పంటలు బాగా పండాలని, వర్షాలు నిండుగా కురవాలని, పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా కాపాడాలని, ఏడుగురు వనదేవతలను ప్రతిష్టించి కొలిచే పవిత్రమైన పండుగ శిత్లా పండుగని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్, జిల్లా కన్వీనర్ గుగులోతు నందులాల్ నాయక్, రాష్ట్ర మహిళా సేన కన్వీనర్ పద్మాబాయి, సేవాలాల్ మహిళా సేన జిల్లా కన్వీనర్ భూక్యా స్రవంతి మోహన్ నాయక్, లక్ష్మీబాయి, దేవి, పూజాబాయి, గుగులోతు రాములు నాయక్, భానోత్ బద్రునాయక్, జేత్రాం నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు జరుపుల బాలు నాయక్, బాదావత్ రాంబాబు నాయక్, ధరావత్ శ్రీను నాయక్, భానోత్ రెడ్యానాయక్, లునవత్ వెంకన్న నాయక్, బోడ సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 4వ తేదీన జరిగే దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయండి - (ఎస్ఎఫ్ఐ)



### నందిగామ కె.వి.ఆర్ కళాశాలలో బంద్ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్ ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు

నందిగామ /జులై(2) (గౌతమ్ న్యూస్): నీట్ నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జూలై 4వ



తేదీన దేశంలో గల విద్యాసంస్థలన్నీ లకేజీ టూ పీజీ బంద్ కు పిలుపునిచ్చింది దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ నీట్ పరీక్ష నిర్వహించే న్ ట్ ఏ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్న ఇటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని గాని నీట్ పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని చెప్పి గానీ ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యం అని వారు అన్నారు. ఈ సందర్భంగా నీట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ న్ టీ ఏ రద్దు చేయాలని,పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని,కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని వారు డిమాండ్ చేస్తూ,జూలై 4వ తేదీ అల్లూరి స్ఫూర్తితో బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జులై 4వ తేదీన లెఫ్ట్ విద్యార్థి సంఘాలను కలుపుకొని ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా కేజీ టు పీజీ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో అన్ని విద్యాసంస్థలు, విద్యార్థులు బంద్ కు సహకరించి బంద్ ను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ కాజు,ప్రయోధర్, వెంకటేష్,నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రతిరోజు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రవాణా చేయాలి మరియు 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తీయాలి

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం బలరాం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి /**జులై(2) (గౌతమ్ న్యూస్):** సింగరేణి భవన్ : సింగరేణి వ్యాప్తంగా రోజుకు 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ తీయాలి.వర్షాకాలంలో ఉత్పత్తి తగ్గకుండా చర్యలు తీసుకోవాలి అన్ని ఏరియాల జీఎంలకు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ దిశానిర్దేశం సింగరేణి భవన్, జులై 2, 2024 ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి వీలుగా ఈ వర్షాకాలంలోనూ ఉత్పత్తికి విఘాతం కలగకుండా రోజుకు 2 లక్ష్యల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, అలాగే రోజుకు 13 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు చేయాలని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ఏరియా జీఎం లను కోరారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో ఉత్పత్తిపై , నూతన ప్రాజెక్టులు, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు, ఇతర కంటిన్యూయస్ మైనర్ల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి నష్టం వాటిల్లకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టపరచుకోవాలని, క్వారీల్లో నిలిచిన వర్షం నీటిని పంపింగ్ చేయాలని, ఏదైనా షిఫ్టో వర్షం వల్ల ఉత్పత్తికి నష్టం కలిగితే మరుసటి షిఫ్టో భర్తీ చేయాలని సూచించారు. ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలను, ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఏజెన్సీల నియామకం వంటివి పూర్తి చేశామని, ఏరియా యాజమాన్యాలు మరింత శ్రద్ధ వహిస్తూ లక్ష్యాల మేర బొగ్గు ఉత్పత్తి,బొగ్గు కు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, దీనిలో మరో 5 ఏళ్లలో మొత్తం 10 గనులు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని, దీనికోసం సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు. ఈ ఏడాది మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుండి ఉత్పత్తి ప్రారంభం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ గనులకు సంబంధించిన మిగిలిన అనుమతులు, ఏర్పాట్లను కాలక్రమ పట్టిక ద్వారా పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ తమకు కేటాయించిన 8 గంటల పూర్తి సమయం పనిచేసే విధంగా వారిని చైతన్య పరచాలని అధికారులు కూడా ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్, పర్సనల్) ఎన్ వి కె శ్రీనివాస్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) జి . వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం (కోఆర్డినేషన్) జి.దేవేందర్, జీఎం (సి పి పి) రవికుమార్, ఇంకా కార్పొరేట్ ఏరియా జీఎంలు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పేదల కుటుంబాలకు అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్

గ్రామ పంచాయితి సిబ్బంది సౌందర్య కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం అందజేత



మానుకోట జిల్లా/కేసముద్రం/జులై(2) (గౌతమ్ న్యూస్): ఇటీవల రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న మానుకోట జిల్లా, కేసముద్రం మండలం కిష్టాపురానికి చెందిన కొంగర సునీల్ కుటుంబ సభ్యులను చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఇంటికి పెద్దదిక్కుగా ఉన్న సునీల్ మరణం పట్ల విచారం వ్యక్తం చేశారు. కాగా సునీల్ కుటుంబానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం అందజేశారు. సునీల్ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కేసముద్రం స్టేషన్ గ్రామపంచాయతీలో సిబ్బందిగా పనిచేస్తున్న సునీల్ తల్లి సౌందర్య, భార్య మమత రాణి, సోదరులు నవీన్, అనిల్ లను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మిగౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నర్సయ్య, గండి వీరేందర్ గౌడ్, అరుణ, సుభద్ర, అనిత, ఉమ, కవిత, కొండేటి కళాధర్, జమున, సుజాత, విజయ, కవిత యాకయ్య, అర్జున్, రమేష్, రామచంద్రు, శ్రీనివాస్, శ్రీను, శ్రీనివాసు, జెల్లంపల్లి సుధాకర్, నరేష్, మనోజ్, యాకన్న, శ్రీకాంత్, అమ్ములు, చందు, అనిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు సాయి



టేకులపల్లి /జులై(2) (గౌతమ్ న్యూస్): సామాజిక సేవకుడు అమెరికా వరకు ప్రకాశించిన కిరణం బర్మావత్ సాయి తేజ జాదవ్. చంద్రుగొండ మండలం తుంగారం మారుమూల గ్రామం నుండి అమెరికా వరకు ప్రకాశించిన కిరణం బర్మవత్ సాయితేజ జాదవ్ తండ్రి బర్మవత్ హరిసింగ్ వృత్తిరీత్యా ప్రభుత్వ ఇంగ్లీషు ఉపాధ్యాయులు ,సాయితేజ చిన్ననాటి నుంచి సమాజసేవ చేయడంలో చిన్న నుంచి పెద్ద అందరి మన్నలను పొందుతున్నాడు. అంకితభావం, కరుణ నాయకత్వానికి సాయితేజ ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని చెప్పొచ్చు. యూఎస్ఏలోని సెయింట్ లూయిస్ విశ్వవిద్యాలయం నుండి తన ఎంఎస్ పూర్తిచేసారు. యూఎస్ఏ నుండి చాలా మంది జీవితాల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నాడు. సాయి ఫౌండేషన్ వ్యవస్థాపకుడిగా, యు.ఎస్.ఎ నుండి భారతదేశంలోని పేదలు, విద్యార్థులు మరియు వివిధ సామాజిక కారణాల కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు. అతని నిస్వార్థత, సమాజం యొక్క అభ్యున్నతి కోసం నిబద్ధత నిజంగా స్ఫూర్తిదాయకం, దూరం నుండి మార్పు చేయగల సామర్థ్యం అతని అసాధారణమైన లక్షణానికి నిదర్శనం. తన దాతృత్వ ప్రయత్నాలతో పాటు, సాయితేజ ఇండియన్ ఓవర్ సీస్ కాంగ్రెస్ యూత్ కమిటీ సభ్యుడు మరియు ఐఓసి సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్గా రాజకీయాల్లో కూడా చురుకుగా పాల్గొంటున్నారు. అతను నిస్సందేహంగా భవిష్యత్ ప్రత్యక్ష రాజకీయాలలో రావాలని తన శ్రేయోభిలాషులు అభిమానులు కోరుకుంటున్నారు . సాయితేజ సాధించిన విజయాలు, సమాజం పట్ల అంకితభావం ఎందరికో స్ఫూర్తి దాయకం.



## ఆరోగ్య సంరక్షణలో ఆశ వర్కర్లది కీలక పాత్ర

బయ్యారంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు.



బయ్యారం/జులై(2) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం గ్రామ పంచాయతీ పరిధిలో గంగ బజర్ నందు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చెసి జ్వరాలతో ఇబ్బంది పడుతున్న పెషేంట్లకు రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు చెసి తగు జాగ్రత్తలు, సూచనలు,చెప్పి,ఈ సీజనల్ వ్యాధులపైన అవగాహనా కార్యక్రమం చేపట్టారు,ఇంటింటికి తిరిగి రోగులకు మందులు పంపిన చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు, బి. బూలి, జె,అచ్చమ్మ, ఆశ వర్కర్స్,కళావతి, మాధవిలత, ఉమారాణి, పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకొని, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారమందించే ఆరోగ్య వారధులు ఆశ కార్యకర్తలు. గర్భిణులకు మందులు అందించడం, ప్రభుత్వ వైద్యశాలల్లో డెలివరీలు అయ్యేలా చూడడం, పిల్లలకు టీకాలు వేయించడం.. తద్వారా మాతా శిశు మరణాలు తగ్గించడం వీరి ప్రధాన విధులు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాంతక వ్యాధుల గుర్తింపులో వీరు అందించిన సేవలు అమోఘం. సాధారణ ప్రసవాల్లో కీలక పాత్ర గ్రామీణ ప్రాంతాల్లో చురుగ్గా సేవలు గర్భిణులు, బాలింతలకు అవగాహన,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకొని, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచారమందించే ఆరోగ్యవారధులు ఆశ కార్యకర్తలు. గర్భిణులకు మందులు అందించడం, ప్రభుత్వ వైద్యశాలల్లో డెలివరీలు అయ్యేలా చూడడం, పిల్లలకు టీకాలు వేయించడం..తద్వారా మాతా శిశు మరణాలు తగ్గించడం వీరి ప్రధాన విధులు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ దగ్గు, జ్వరం, జలుబు తదితర చిన్నపాటి వ్యాధులకు మందులు అందజేస్తున్నారు. ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ రోగాల కట్టడికి చర్యలు చేపడుతున్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి డెలివరీ వరకు ప్రతినెలా వారికి సూచనలు చేస్తూ సాధారణ ప్రసవాలు జరిగేలా అవగాహన కల్పిస్తున్నారు.దీంతో సర్కారు వైద్యశాలల్లో ప్రసవాల సంఖ్య రెండింతలు పెరిగాయని చెప్పవచ్చు. పల్లెలు, తండాల్లోని ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆశవర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారు.

## బయ్యారం మండలన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్





బయ్యారం/జులై(2) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ అదనపు కలెక్టర్ లెనిన్ వాత్సవ్ టొప్పో బయ్యారం మండలంలోని బయ్యారం గ్రామపంచాయతీ, సంతులాల్ పోడ్ తండ గ్రామపంచాయతీని సందర్శించి గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు, బయ్యారంలో ఉపాధి హామీ పనుల పర్యవేక్షణలో భాగంగా వెజిటేబుల్ పాండాస్ ను సందర్శించడం జరిగింది. అనంతరం సంతులాల్ పోడ్ తండ లో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లలతో ముఖాముఖిగా సంభాషించడం జరిగింది. హరితహారం లక్ష్యాలను జూలై చివరి కల్లా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, బయ్యారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. శ్రీనివాసరావు,మండల పంచాయతీ అధికారి ఆర్ రఘుపతి రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయం మరువలేనిది.....

జడ్పీ సర్వసభ్య సమావేశంలో జడ్పీ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్....





మెదక్,/జులై(2) (గౌతమ్ న్యూస్): అన్ని శాఖల అధికారులు సమన్వయంతో జిల్లా అభివృద్ధికిఅహర్నిశలు కృషి చేశానని జడ్పీ చైర్ పర్సన్ .శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ అన్నారు. సర్వసభ్య సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ . శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ సభ్యుల కాలపరిమితి ముగిసిన కూడా ప్రజల సమస్యలపై ప్రభుత్వ అధికారుల సమన్వయం ఎప్పటికీ అవసరం ఉంటుందని ఈ ఐదు సంవత్సరాల కాలంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా విశేష కృషిచేసిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలపై సానుకూలంగా స్పందించి శాఖల వారీగా ప్రణాళికలు తయారు చేసుకుని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్దేశించి గత సంవత్సరంలో చేసిన అభివృద్ధి ఇక ముందు తీసుకోవాల్సిన చర్యలు ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రతి శాఖల వారీగా సమావేశాలు నిర్వహించుకుంటున్నట్లు వివరించారు. పాలనయంత్రాంగం తరపున జిల్లా పరిషత్ సమావేశంలో సభ్యులు అడిగిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నర్సాపూర్ శాసనసభ్యులుసునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీమతి హేమలత శేఖర్ గౌడ్ 05 సంవత్సరాల పదవి కాలంలో ఇటు అధికారులను అటు ప్రతిపక్షాన్నిగౌరవ సభ్యులను సమన్వయం



చేసుకుంటూ మచ్చలేని నాయకురాలుగా ప్రజల మన్ననలను చూరగొన్నారని కొనియాడారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో విజయవంతంగా ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఒక వేదికగా వాడుకుని గౌరవ సభ్యులు విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని చెప్పారు నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల సమస్యలు తో మాట్లాడి ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేశారన్నారు. శాసనమండలి సభ్యులుసుభాష్ రెడ్డి మాట్లాడుతూ పదవీ విరమణ అనేది పదవికి విరమణ గాని సేవలకువిరమణ ఉండదని ప్రజల మధ్య పని చేస్తూ ఉంటేఎప్పుడో ఒకప్పుడు ప్రజలు మనకు అవకాశం కల్పిస్తారని నిరుత్సాహ పడద్దని భరోసా కల్పించారు. గౌరవ సభ్యులుఈ 05 సంవత్సరాల కాలంలో చిత్తశుద్ధితో ప్రజలకు సేవలందించారని ఫోటో కాల్ లేకపోయినా కూడా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు సహాయ సహకారాలు కావాలని వివరించారు.భవిష్యత్తులో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. నారాయణఖేడ్ శాసనసభ్యులు పి సంజీవరెడ్డి మాట్లాడుతూ పార్టీలు ఏదైనా ప్రభుత్వాలు మారిన పదవిలోకి వచ్చిన తర్వాత రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని ప్రభుత్వాలు మారుతూ ఉంటాయి ప్రభుత్వ పాలసీలు కూడా మారుతూ ఉంటాయి. నేను కూడా మీకు లాగే జడ్పిటిసి ఎంపీపీ పదవులు చేపట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉంటే ప్రజలు శాసనసభ్యులుగా



ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.మా టర్మ్ అయిపోయిందని చింతనతో ఉండకుండా కొత్త బాడీ వచ్చేవరకు ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చూడాలన్నారు. శాసనమండలి సభ్యులు యాదవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా జీవితంలోప్రజలలో మంచి గుర్తింపు తెచ్చుకునిఈ ఐదు సంవత్సరాల కాలంలోగౌరవ సభ్యులుమచ్చలేని నాయకులుగా సేవ చేయడం అభినందించదగ్గ విషయమని చెప్పారు. అంతకుముందు వైద్య ఆరోగ్య,వ్యవసాయం,విద్యా విభాగం,పశుసంవర్ధక, విద్యుత్ తమ శాఖ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. అనంతరం పదవీ విరమణ పొందిన గౌరవ సభ్యులకు జిల్లా పరిషత్ తరపున సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి సభ్యులను గౌరవప్రదంగా పూలబోకేలు శాలువాలతోపూల బొకేలు శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,జడ్పిటిసిలు,ఎంపీపీలు ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాథస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఆలస్యంగా వెలుగులోకి...! కేసు నమోదు





బయ్యారం/జులై(2) (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లాబయ్యారం,మండలంలోని ఉప్పలపాడు పంచాయతీ పరిధిలో లక్ష్మీ నరసింహ పురం గ్రామ సమీపంలో ఎస్సీ కాలనీ సమీపంలో వంగూరి మురళి(25) అనుమానాదస్పస్థితిలోఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడు గత నాలుగైదు రోజుల క్రితం మృత్యువాత పడినట్లు స్థానికులు తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం ముత్యాలమ్మ గూడెం లోని ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహించేవాడని తెలిపారు గత 5 రోజులుగా మృతుడు ఇంటికి రాకుండా కనిపించకపోవడంతో మంగళవారం చుట్టుపక్కల వెతకడంతో ఓ చెట్టుకు ఉరివేసుకొని దుర్వాసనతో మృతుడు గుర్తుపట్టలేనంత స్థితిలో ఉన్నాడు.స్థానికులు ఎవరు కూడా మృతుడు వద్దకు వెళ్లేందుకు సహసం చేయలేదు మృతుడు తల్లి ఎల్లమ్మ మరణించిన వ్యక్తి తమ కుమారుడిదిగా నిర్ధారణ చేశారు. తమ కుమారుడు ఆత్మ హత్య చేసుకొనే పిరికి వాడు కాదని ,ఎవరో కావాలని చంపి ,ఆత్మ హత్యగా చిత్రీకరించారని అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారి ఫిర్యాదు మేరకు సిఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్థున్నట్లు తెలిపారు.



## వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి/జులై(2) (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : వనమహోత్సవం లో భాగంగా ఆయా శాఖల వారీగా మొక్కలు నాటే లక్ష్యాలకు సంబంధించి మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో వన మహోత్సవం పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ తో కలిసి సమావేశం నిర్వహించారు. 2024-2025 సంవత్సరానికి వన మహోత్సవ జిల్లా లక్ష్యం 65 లక్షల 14 వేలు కాగా లక్ష్యాలను అధిగమించేందుకు జిల్లా అధికారులు శాఖల వారిగా ఇచ్చిన టార్గెట్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు జిల్లా లోని అటవీ శాఖ నర్సరీ నుండి మొక్కలు తీసుకొనుటకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించే లక్ష్యం ప్రకారం మొక్కలు నాటేందుకు స్థలాలు గుర్తింపు, గుంతల తవ్వకం చేపట్టాలన్నారు. మొక్కలు నాటడం తోపాటు మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నాటిన ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ ,చేయాలని తెలిపారు. ప్రతి పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, చింత, ఉసిరి మరియు వెలగ మొక్కలు తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని కాలువలకు ఇరువైపులా సుబాబుల మొక్కలను నాటాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన అన్ని శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్ధమ్మతల్లి ఆలయానికి బోళ్ళ భిక్షపతి రూ6వేలు వితరణ



ఖానాపురం/జులై(2) (గౌతమ్ న్యూస్): ఖానాపురం మండలం కొత్తూరు గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి ఆలయానికి విద్యుత్ సౌకర్యార్థంబోళ్ళభిక్షపతి-ప్రమీల రూ6వేలు ఆర్థిక సహాయం అందించారు. కొత్తూరు ముదిరాజ్ సంఘం కుల పెద్దమనుషుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి ఆలయానికి తనవంతు సహాయంగా విద్యుత్ కల్పనకై అవసరమైన ఖర్చులకై కొత్తూరూ గ్రామానికి చెందిన బోళ్ల పెంటయ్య జ్ఞాపకార్ధంగా వారి కుమారుడైన మాజీ ఉప సర్పంచ్ బోళ్ల బిక్షపతి- ప్రమీల ఆరువేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం పెద్దమనిషులు చిరుత చంద్రయ్య ముదిరాజ్ ,దొంతర పోయిన ఎల్లయ్య సంఘం అధ్యక్షుడు పోలు రంజిత్ ముదిరాజ్ ,సంఘం క్యాషియర్ అన్న బోయిన శ్రీకాంత్ ,కుల సభ్యులు గాదరబోయిన యాకయ్య ,నీరటి యాకయ్య ,బుడిగబోయిన పాపయ్య, నర్రా సారయ్య ,అల్లాడి కొమ్మాలు, గాదరబోయిన కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 316వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ /జులై(2) (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో గాంధీనగర్ , వరంగల్ జిల్లాకు చెందిన మునిగాల కీ.శే రాంచందర్ - కరుణ దంపతుల కుమారుడు " కీ.శే మునిగాల నరేందర్ " జయంతి సందర్భంగా మునిగాల - కీ.శే రాంచందర్ - కరుణ దంపతుల సహకారంతో మిషనరీ ఆఫ్ ఛారిటీ మదర్ థెరిస్సా హోమ్ కాశిబుగ్గ , వరంగల్ లో ఉన్న వృద్ధులకు 316వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిగాల కరుణ , మునిగాల స్వర్ణలత , శ్రీకాంత్ , సుమంత్ , రమాదేవి , ఉమాదేవి , కళ్యాణ్ , సన్నీ , చింటు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెళ్ళి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరురాష్ట్రాల సీఎంల భేటీ అభినందనీయం..!!




పశ్చిమ గోదావరి: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు , రేవంత్ రెడ్డి శనివారం సమావేశం అవబోతున్నారు. పెండింగ్ సమస్యలపై ప్రధానంగా చర్చ జరగనుంది. సీఎంల భేటీ అభినందనీయం అంటున్నారు ఉండి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణ రాజు. అదే సమయంలో తెలంగాణ నుంచి రావాల్సిన బకాయి నిధులు వస్తే బాగుంటుందని వివరించారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఊహించిన దానికన్నా ఎక్కువగా వేగంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో ఒకే రోజు 97 శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని రఘురామ అన్నారు.' సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌ను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. ఉభయ గోదావరి జిల్లా రైతులకు రూ.9050 కోట్ల బకాయి పడింది. సహకార వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసింది. పెద్ద బ్యాంకులకు కోటి రూపాయలు, చిన్న బ్యాంకులకు 30 నుంచి 40 లక్షల రూపాయలు బకాయి పడింది. కుయుక్తులతో జగన్ అప్పులు చేశారు. ఉండి నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులను ఆగస్టు 15వ తేదీ నాటికి యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం అని' రఘురామ కృష్ణ రాజు స్పష్టంచేశారు.

## సీఎం రేవంత్ రెడ్డితో నోకియా జర్మనీ ప్రతినిధుల భేటీ..



తెలంగాణకు పెట్టుబడులు తెచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. తాజాగా మరో దిగ్గజ కంపెనీ బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. మంగళవారం సచివాలయంలో నోకియా జర్మనీ ప్రతినిధులు రేవంత్ రెడ్డిని కలిశారు. రేవంత్ కొద్ది రోజులుగా అంతర్జాతీయ దిగ్గజ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్‌తో భేటీ అవుతునే ఉన్నారు. తెలంగాణకు పెట్టుబడులు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. తెలంగాణలో కంపెనీ పెట్టుబడుల నేపథ్యంలో సీఎంను నోకియా జర్మనీ బృందం కలిసినట్లు సమాచారం. ఈ సమావేశంలో నోకియా గ్లోబల్ హెడ్ మార్టిన్, సేల్స్ హెడ్ మ్యాన్క్, గ్లోబల్ డైరెక్టర్ వెంకట్, రాజేష్, సీస్ రావ్, పద్మజ, ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా తెలంగాణకు పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. కొత్త పాలసీలు తెచ్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. ఐటీ రంగంలో వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు. దీనివల్ల ఉద్యోగాలతో పాటు.. పరోక్షంగా ఎన్నో అవకాశాలు లభిస్తాయని వివరించారు. రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలు వృద్ధి చెందడంలో కంపెనీల ఛీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ల (సీఎఫ్ఓ) పాత్ర కీలకంగా ఉందని రాష్ట్ర ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్ అన్నారు. రాష్ట్రాలు అందించే ఇన్సెంటివ్‌లను పరిశీలించే బాధ్యత వారిదేనని గుర్తు చేశారు. చాలా వరకు అన్ని రాష్ట్రాలు ఇన్సెంటివ్‌లను, ఆర్థిక ప్యాకేజిలను అందిస్తున్నాయని వివరించారు.

### రాజకీయాలలో స్పష్టమైన వైఖరి ఉండాలి..
## దొంగాటలు ఆడకూడదు



విశాఖ వేదికగా మూడు రోజుల పాటు సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు జరుగుతున్నాయి. తొలి రోజు సమావేశాలకు ముఖ్య అతిథిగా జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు. ఇక, ఎన్నికల ఫలితాలపై సమీక్ష, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఇచ్చినప్పటికీ అభివృద్ధి చేయలేదు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారు.. ప్రశ్నించే గొంతు నొక్కేశారు, రాజకీయ పార్టీల నాయకులపై తప్పుడు కేసులు పెట్టారు అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేయలేదు.. అందుకే సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘోరంగా ఓడిపోయారు.. జగన్మోహన్ రెడ్డి ఎక్కడి పర్యటనకు వచ్చిన చెట్లు నరికేసి పర్యావరణ విధ్వంసానికి పాల్పడ్డారు అని సీపీఐ నారాయణ పేర్కొన్నారు. ఇక, న్యూట్రల్ స్టాండ్ తీసుకోవడం వలనే జగన్మోహన్ రెడ్డి ఓడిపోయారు అని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. రాజకీయాలలో స్పష్టమైన వైఖరి ఉండాలి.. దొంగాటలు ఆడకూడదు.. అసెంబ్లీలో, పార్లమెంట్ లో చట్టం ప్రకారమే ప్రతిపక్ష హోదా వస్తుంది.. గత వైసీపీ ప్రభుత్వంలో ఋషికొండాలో నిర్మించిన భవనాలు చూడటానికి ఎవరికి అనుమతి ఇవ్వలేదు.. నేను కోర్టు అనుమతితో నిర్మాణాలు పరిశీలించడానికి వెళ్ళాను.. విశాఖకు తలమానికమైన ఋషికొండాను వైసీపీ ప్రభుత్వం బొడిగుండు కొట్టేసింది.. నిజంగా టూరిజం కోసం అయితే ఋషికొండాలో అంత విలాసవంతమైన ప్యాలస్ ను నిర్మించాల్సిన అవసరం లేదని నారాయణ అన్నారు. అయితే, తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ఋషికొండాలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి విలాసవంతమైన భవనాలు నిర్మించుకున్నారు అని సీపీఐ నారాయణ పేర్కొన్నారు. ఋషికొండాపై నిర్మాణాలకు పెట్టిన డబ్బులు పోలవరం ప్రాజెక్ట్ పై పెట్టివుంటే బాగుండేది.. జగన్మోహన్ రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు.. ప్రజాధనంపై బాధ్యతారహితంగా వ్యవహరించారు.. తప్పక జగన్మోహన్ రెడ్డి శిక్ష అనుభవించాల్సిందే అని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ఋషికొండా భవనాలను ప్రజా ప్రయోజనాలు కోసం వినియోగించాలి అని నారాయణ చెప్పుకొచ్చారు.

### ఈడీ విచారణకు హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి..



రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోవడం.. లోక్ సభ ఎన్నికల్లో ఒక్క సీట్ కూడా గెలవకపోవడంతో ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. పుండు మీద కారం చల్లినట్లుగా పలువురు ఎమ్మెల్యేలు పార్టీని వీడుతున్నారు. ఉన్నవారిలో ఓ ఎమ్మెల్యే ఈడీ విచారణ ఎదుర్కొంటున్నారు. తాజాగా పటాన్ చెరు గులాబీ పార్టీ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఈడీ విచారణకు హాజరయ్యారు. కొద్ది రోజుల క్రితం గూడెం మహిపాల్ రెడ్డితో పాటు అతన సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇళ్లల్లో ఈడీ తనిఖీలు చేసింది. భూగర్భ గనుల శాఖకు భారీగా సీనరేజ్ నిధులు ఎగవేసినట్లు ఆరోపణలు రావడంతో దాడులు నిర్వహించింది. 72.8 లక్షల మెట్రిక్ టన్నుల మెటల్ తవ్వేసి కేవలం 40. 8 లక్షల మెట్రిక్ టన్నులకే సీనరేజ్ చెల్లించినట్లు వార్తలు వచ్చాయి. దీంతో సోదాల్లో పలు కీలకమైన పత్రాలని ఈడీ స్వాధీనం చేసుకుంది. అప్పుడే మహిపాల్ రెడ్డి వ్యాపార లావాదేవీలు, అకౌంట్స్, మనీ ట్రాన్సాక్షన్స్ పై వివరాలు రాబట్టారు. జులైన 2న విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు. దీంతో గూడెం మహిపాల్ రెడ్డి ఈడీ విచారణకు వెళ్లారు. గతంలో రూ.341 కోట్లు చెల్లించాలని మైనింగ్ అధికారులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. ఇప్పటికే మద్యం కుంభకోణంలో ఎమ్మెల్సీ కవితను ఈడీ, సీబీఐ అరెస్ట్ చేసింది. ఆమె 108 రోజులుగా తీహార్ జైలులో ఉంటున్నారు. మరోవైపు విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి కేసీఆర్ పై పలు ఆరోపణలు వస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లతో పాటు యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణంపై జస్టిస్ ఎల్.నరసింహా రెడ్డి ఛైర్మన్? గా విద్యుత్ కమిషన్ ఏర్పాటు చేసింది. కమిషన్ కేసీఆర్ కు నోటీసులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.

## ఆర్టీసీలో కొలువుల జాతర..
## పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్




టీజీఎస్ఆర్టీసీ (TGSRTC)లో కొలువుల జాతర షురూ కాబోతోంది. రీసెంట్ గా మహాలక్ష్మి స్కీం తీసుకొచ్చి మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం.. ఇప్పుడు నిరుద్యోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. TGSRTC"లో 3035 ఉద్యోగాల భర్తీకి స్వీకారం చుట్టింది. ఈ ఖాళీల భర్తీకి సంబంధించి ప్రభుత్వానికి ఇప్పటికే ఆర్టీసీ అధికారులు ప్రతిపాదనలు పంపించగా.. తాజాగా ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది. ప్రస్తుతం ఆర్టీసీలో 43 వేల మంది పని చేస్తున్నారు. అయితే కారుణ్య నియామకాలు మినహా గత పదేళ్లుగా సంస్థలో కొత్త నియామకాలు జరగలేదని, సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో ఇప్పుడు భారీ ఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయని గతంలోనే మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తాజాగా అందుకు మార్గం సుగమమైంది. TGSRTC లో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు ఆర్టీసీ అధికారులు. రాష్ట్రంలో మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించిన తర్వాత ఆర్టీసీలో ప్రయాణికుల సంఖ్య బాగా పెరిగింది. ఈ క్రమంలోనే పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను సమకూర్చుకోవాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించి, ఆ మేరకు కొత్త నియామకాలు చేపడుతోంది. ఈ ఉద్యోగ నియామకాల్లో డ్రైవర్లు, కండక్టర్ల రిక్రూట్‌మెంట్ ఎక్కువగా ఉంది. రోడ్లపైకి కొత్త బస్సులు రాబోతున్నాయి కాబట్టి ఎక్కువ మంది స్టాఫ్ అవసరం అవుతారని భావించి ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ పోస్టులకు సంబంధించి మరింత సమాచారం అతి త్వరలో తెలియనుంది.

### త్వరలోనే విశాఖలో అవసరమైన ఫ్లై ఓవర్లు నిర్మిస్తాం..



విశాఖ సెంట్రల్ జైలును ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత సందర్శించారు. గంజాయి కేసులో జైలులో ఉన్న గంజాయి ఖైదీలను కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సెంట్రల్ జైల్లో సిబ్బందికి కనీస వసతలు లేవు.. చిన్న, చిన్న పిల్లలు గంజాయి కేసుల్లో ఖైదీలగా ఉన్నారు.. ఐదు, పది వేల రూపాయలు కోసం పిల్లలు గంజాయి ఖైదీలగా మారుతున్నారు.. గంజాయి స్మగ్లర్లు మాత్రం దర్జాగా తిరుగుతున్నారు.. సెంట్రల్ జైల్లో గంజాయి డి అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హోంమంత్రి చెప్పుకొచ్చారు. త్వరలో అధికారులతో సమీక్ష నిర్వహించి, సిబ్బందికి మంచి చేస్తాం.. ఖైదీలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నాం.. ఖైదీలకు ఆరోగ్యానికి పెద్దపీట వేస్తాం.. గంజాయి, డ్రగ్స్ విషయంలో ఉక్కుపాదం మోపుతామని వంగలపూడి అనిత పేర్కొన్నారు. త్వరలోనే ఆరిలోవ నూతన పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది అని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. దిశ చట్టం లేదు.. దిశ పోలీస్ స్టేషన్ పేరు మార్పు చేస్తామన్నారు. అలాగే, హనుమంతువాక సిగ్నల్ వద్ద ట్రాఫిక్ ను హోం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమంతువాక ఏరియాలో ట్రాఫిక్ అధికంగా ఉంటుంది.. గిరి ప్రదక్షణకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.. విశాఖలో ఒకే ఫ్లైఓవర్ ఉండడం దురదృష్టకరం.. త్వరలోనే విశాఖలో అవసరమైన ఫ్లై ఓవర్లు నిర్మిస్తాం.. టూవీలర్స్ పై ప్రయాణించే ప్రయాణికులు హెల్మెట్ వినియోగించాలి.. భద్రత కోసం హెల్మెట్ వాడండి.చలనాలు కోసం కాదు అని హోం మంత్రి వంగలపూడి అనిత చెప్పుకొచ్చారు.

# కొత్త చట్టాల కింద మధ్యప్రదేశ్లో తొలి కేసు




ఢిల్లీలోనూ ఒకటిన్యూఢిల్లీ : నూతన నేర చట్టాలను జూలై 1 అర్ధరాత్రి నుంచి మోడీ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. అమల్లోకి వచ్చి 20 నిమిషాలు కూడా గడవక ముందే మధ్యప్రదేశ్లో ఈ నూతన చట్టల కింద తొలి కేసు నమోదయింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్లోని హనుమాన్గంజ్ పోలీస్టేసన్లో 12:16 ఎఎం గంటలకు కొత్త చట్టాల కింద ఎఫ్ఐఆర్ను నమోదు చేశారు. దీనికి 11 నిమిషాలకు ముందు జరిగిన సంఘటనపై ప్రఫుల్ చౌహన్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ నమోదయింది. తాను భోజనం తరువాత టీ తాగడానికి వెళ్లేతే అక్కడ టీ విక్రేత పాత వివాదాన్ని దృష్టిలో పెట్టుకుని తనపై దుర్భాషలు ఆడారని ప్రఫుల్ చౌహన్ ఫిర్యాదు చేశాడు. దీంతో కొత్త చట్టం భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని సెక్షన్ 296 కింద పోలీసులు నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ను రద్దు చేస్తున్నట్లు ఢిల్లీలో కేంద్ర హోం మంత్రి ప్రకటించారు. కొత్త చట్టం కింద తొలి కేసును వీధి వ్యాపారిపై నమోదు చేయడం సరికాదనే అభిప్రాయంతో ఈ ఎఫ్ఐఆర్ను రద్దు చేసినట్లు తెలిపారు. ఎఫ్ఐఆర్ను సమీక్షించే నిబంధన కింద అధికారులు ఎఫ్ఐఆర్ రద్దు చేసినట్లు చెప్పారు. అయితే మధ్యప్రదేశ్లోనే ఈ కొత్త చట్టాల కింద తొలి కేసు నమోదైనట్లు అమిత్షా వెల్లడించారు. అమిత్ షా వివరాల ప్రకారం గ్వాలియర్ జిల్లాలోని హజిరా పోలీస్ స్టేషన్లో జూలై 1, సమయం 12:24 ఎఎం గంటలకు ఎఫ్ఐఆర్ను పోలీసులు నమోదు చేశారు. అర్ధరాత్రి అయిన కొన్ని నిమిషాల తరువాత తన యమహా ద్విచక్ర వాహనం దొంగతనానికి గురయిందని సౌరబ్ నర్వరియా అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం ఈ బైక్ విలువ రూ. 1.10 లక్షలు. అలాగే, కొత్త చట్టాల కింద ఢిల్లీలోనూ కేసు నమోదయింది. కమ్లా నగర్ పోలీసుస్టేషన్లో ఈ ఎఫ్ఐఆర్ను నమోదు చేశారు. పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు అధికారులు చెప్పారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్ సమీపంలో పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు బీహార్లోని పాట్నాకు చెందిన పంకజ్ కుమార్ అనే విక్రేత ప్రజలకు అడ్డంకులు కల్పిస్తున్నాడని ఆరోపిస్తూ హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు చేశారు. దీంతో బిఎన్ఎస్ సెక్షన్ 285 (పబ్లిక్వే లేదా నావిగేషన్ లైన్లో ప్రమాదాలు, అడ్డంకులు సృష్టించడం) కింద కేసు నమోదు చేశారు. ఈ నేరం కనుక రుజువుయితే రూ. 5 వేలుతో పాటు జైలు శిక్ష కూడా విధిస్తారు. అలాగే భారతీయ నాగరిక సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 173 కింద కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్య అధినియం (బిఎస్ఎ)లకు గత డిసెంబర్లోనే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో మోడీ ప్రభుత్వం సోమవారం నుంచి వీటిని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ చట్టాలపై ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీ మధ్య మొదటి నుంచి వివాదం నడుస్తోంది. ప్రతిపక్ష సభ్యులును సభ నుంచి సస్పెండ్ చేసి మరీ మోడీ ప్రభుత్వం వీటిని గత ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో మోడీ ప్రభుత్వం ఆమోదించుకుంది. కొత్త చట్టాలు పేద, శ్రామిక, బలహీన వర్గాలపై అణిచివేతకు సాధనంగా ఉపయోగపడతాయని ప్రతిపక్ష నాయకులు ప్రధానంగా ఆరోపిస్తున్నారు.

# రుణమాఫీకి వడివడిగా అడుగులు..

### నేడో, రేపో ఉత్తర్వుల జారీకి చాన్స్
### ఉద్యాన పంటలకూ మాఫీ వర్తింపు!!
### లబ్ధిదారుల గుర్తింపు బాధ్యత గ్రామస్థాయి అధికారులకే
### 18 నెలల స్వల్పకాలికానికే రుణ మాఫీ
### దీర్ఘకాలిక రుణాలకు అవకాశం లేనట్లే!



హైదరాబాద్,: "ఆరు నూరైనా.. పంద్రాగస్టులోగా రూ.2 లక్షల్లోపు రుణమాఫీ చేసి తీరుతా..!" అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేసిన మేరకు.. అధికారులు ఆ దిశలో విధివిధానాలపై కసరత్తు ముమ్మరం చేశారు. నేడోరేపో మార్గదర్శకాలను వివరించే ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలున్నాయి. ప్రాథమిక అంచనా మేరకు రూ.2లక్షల్లోపు రుణమాఫీ చేయడానికి రూ.31 వేల కోట్ల మేర నిధులు అవసరం. ప్రభుత్వం ఓవైపు నిధుల వేటను కొనసాగిస్తూనే.. రైతుభరోసాకు కేటాయించిన బడ్జెట్‌ను రూ.7,500 కోట్లను రుణమాఫీకి మళ్లించే దిశలో చర్యలు తీసుకుంటోంది. రైతుభరోసా విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు. అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై ఓ స్పష్టత రానుంది. ఆలోగా.. ఈ నిధులతో రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించాలని సర్కారు కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తోంది.

#### పాత మార్గదర్శకాలతోనే..

రుణమాఫీలో లబ్ధిదారుల ఎంపికకు దాదాపుగా పాత మార్గదర్శకాలనే అనుసరించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. గత ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణాలను మాఫీ చేసినప్పుడు అవలంబించిన నిబంధనలనే.. అధికారులు లబ్ధిదారుల ఎంపికకు ప్రామాణికంగా తీసుకుంటారని తెలుస్తోంది. ఇప్పటికే రూ.2 లక్షల్లోపు రుణమాఫీకి కటాఫ్ తేదీని ప్రభుత్వం ప్రకటించింది. అంటే.. 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వరకు రుణాలు తీసుకున్నవారేమాఫీకి అర్హులు. అదీ 18 నెలల కాలవ్యవధితో స్వల్పకాలిక పంటరుణాలై ఉండాలి. దీర్ఘకాలిక పంటరుణాలకు ఈ పథకం వర్తించదు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని, రుణమాఫీ చేస్తారు. కుటుంబాన్ని గుర్తించడానికి రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటారు. పంచాయతీ అసిస్టెంట్ ఎక్స్‌టెన్షన్ అధికారులు(ఏఈవో), పంచాయతీ కార్యదర్శులు అర్హుల కుటుంబాలను గుర్తిస్తారు. ఈ ప్రక్రియను తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు పర్యవేక్షిస్తారు. రైతులకు ఎన్ని బ్యాంకుల్లో అప్పులున్నా.. గరిష్ఠంగా ఒక కుటుంబానికి 2లక్షల వరకే మాఫీ వర్తిస్తుంది. అసలు, వడ్డీ, రెన్యువల్ రుణాలు కలిపి కుటుంబానికి .2లక్షల్లోపే మాఫీ ఉంటుంది. ఉద్యాన పంటలపై తీసుకున్న రుణాలకూ ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

#### మూడు ఫార్మాట్లలో వివరాలు

మూడు ఫార్మాట్లలో లబ్ధిదారుల వివరాలను సేకరిస్తారు. అనెక్సర్-ఏ, బీల్లో రైతుల వివరాలు ఉంటాయి. ఈ వివరాలను క్రోడీకరించి.. అనెక్సర్-సీలో పొందుపరుస్తారు. ఈ ఫార్మట్లతో బ్యాంకు మేనేజర్లు తమ వద్ద ఉన్న వివరాలను పోల్చిచూసుకుంటారు. ఈ మూడు ఫార్మాట్లలోని వివరాలు లీడ్ బ్యాంకు మేనేజర్ల ద్వారా సంబంధిత జిల్లా కలెక్టర్లకు చేరుతాయి. డూప్లికేషన్, డబుల్ పేమెంట్ వంటి సమస్యలను అధిగమించేందుకు మండల స్థాయిలో సంయుక్త బ్యాంకర్ల కమిటీలు పనిచేస్తాయి. ఈ కమిటీలు అన్ని బ్యాంకుల్లో రుణాల వివరాలను క్రోడీకరిస్తాయి. నకిలీ పట్టాదార్ పాస్ పుస్తకాలతో తీసుకున్న రుణాలను గుర్తిస్తాయి. చివరి దశలో.. జిల్లా సహకార ఆడిటర్లు, డీసీసీబీలు, బ్యాంకులు పంపే వివరాలను వ్యవసాయ శాఖ ఐటీ విభాగం స్క్రూటినీ చేసి, పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తుంది. లబ్ధిదారుల జాబితాను గ్రామ పంచాయతీలు, బ్యాంకుల వద్ద ప్రదర్శిస్తారు. ఆ జాబితాలపై ఎవరైనా అభ్యంతరాలను వ్యక్తం చేస్తే.. పరిగణనలోకి తీసుకుని, పరిశీలిస్తారు.

# రేషన్ కార్డు అనర్హులను తొలగించడం కత్తిమీద సామే..!



#### రేషన్ కార్డు ఎంతో ముఖ్యం

ఆరు గ్యారెంటీలైనా.. లేదా ఆరోగ్యశ్రీ లాంటి ఏ ఇతర సంక్షేమ పథకాలైనా వాటి ద్వారా లబ్ధి పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ఆహార భద్రత కార్డులు కేవలం రేషన్ కోసమేనని చాలా సార్లు ప్రకటించినా.. ప్రతి పథకానికి రేషన్ కార్డునే ప్రామాణికంగా తీసుకున్నది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబమని నిరూపించేందుకు రేషన్ కార్డే ట్రంప్ కార్డ్‌గా మారింది. ఇప్పటికే రాష్ట్రంలో అమలు చేస్తున్న గృహజ్యోతి, మహాలక్ష్మిలోని గ్యాస్ సిలిండర్ స్కీమ్స్‌కు రేషన్ కార్డు తప్పనిసరిగా మారింది. ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వంటి స్కీమ్స్ ప్రయోజనాలు సైతం రేషన్ కార్డు ఉంటేనే అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కూడా రేషన్‌కార్డు ఉన్నవారికే అందుతున్నాయి. దీంతో పాటు స్థానిక ధ్రువీకరణ, ఆదాయ ధ్రువపత్రం మంజూరు కూడా అధికారులు రేషన్‌కార్డు అడుగుతున్నారు. దీంతో రేషన్ కార్డు ఎంత ముఖ్యమైనదో ప్రజలకు అర్థమైంది.

అర్హులందరికీ రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందజేస్తామని, అలాగే అనర్హులకు రేషన్ కార్డులు తొలగిస్తామని ఇటీవల తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. కానీ రాష్ట్రంలో ఇప్పటికే 90 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఉన్నాయి. మరో 10 నుంచి 15 లక్షల రేషన్ కార్డుల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు కూడా రేషన్ కార్డే ఆధారమవుతుంది కాబట్టి రేషన్ కార్డులను ఎంత తక్కువగా తొలగించినా సరే అది ప్రభుత్వ వ్యతిరేకతను పెంచుతుంది. కాబట్టి అనర్హత పేరుతో ఎన్నికార్డులను తొలగించాలో నిర్ణయించడం.. కాంగ్రెస్ ప్రభుత్వానికి కత్తి మీద సామే అవుతుంది. అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ఆ మాత్రం ధైర్యం చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక వాటి అమలుకు కసరత్తు ప్రారంభించింది. 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6వ తేదీ వరకు ప్రజా పాలన పేరిట గ్రామ, పట్టణ, వార్డుల్లో కార్యక్రమాలు నిర్వహించి అభయహస్తం పేరిట దరఖాస్తులను స్వీకరించింది. దీంతో పాటు కొత్త రేషన్ కార్డుల కోసం సైతం దరఖాస్తులను తీసుకున్నది. ఇందులో సుమారు పది లక్షల మంది వరకు కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే మరో ఐదు లక్షల దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. దీంతో సుమారు 15 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తున్నది. కొత్త వాటిని జారీ చేస్తే రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య కోటి దాటే అవకాశముంది.

#### కొత్త కార్డులు ఇందుకే ఇవ్వలేదు..

కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం '360 డిగ్రీస్' అనే సాఫ్ట్ వేర్‌ను తయారు చేయించింది. ఎన్ఐసీ, ఐటీ తదితర శాఖలు సంయుక్తంగా రూపొందించిన ఈ సాఫ్ట్‌వేర్‌లో ఆదాయపు పన్ను చెల్లించే వారు, ఉద్యోగులు.. ఇలా పౌరులకు సంబంధించి వివిధ శాఖల నుంచి సేకరించిన సమాచారాన్ని పొందుపరచింది. దీని ద్వారా కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను ఆధార్ నంబర్ల ద్వారా జల్లెడ పట్టింది. ఒకవేళ ఈ సాఫ్ట్‌వేర్‌లో దరఖాస్తుదారుడి సమాచారం దొరికితే సదరు అప్లికేషన్‌ను తిరస్కరించాలని భావించింది. లేకపోతే సదరు దరఖాస్తును సంబంధిత జిల్లా అధికారులకు పంపేందుకు సిద్ధమైంది. అయితే ఎంతో మంది అర్హుల దరఖాస్తులు సైతం ఈ సాఫ్ట్‌వేర్ వల్ల రిజెక్ట్ అయ్యాయని విమర్శలు వచ్చాయి. ఆ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియను ముందుకు సాగించలేదు. గత ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేసే సరకులను చాలా మంది తీసుకోవడం లేదని గుర్తించింది. చాలా మంది ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడానికే మాత్రమే రేషన్ కార్డులను తీసుకున్నారని తేల్చింది. అందుకే ఈ ప్రభుత్వం అనర్హులని తొలగించింది. కేవలం ఒక్క హైదరాబాద్ జిల్లాలోనే లక్షకు పైగా కార్డులను రద్దు చేశారు.

#### 'బీపీఎల్' ప్రమాణాలను పెంచాలి!

రాష్ట్రంలో ప్రస్తుతమున్న 90 లక్షల కార్డుల్లో ఇరవై శాతానికి పైగా అనర్హుల చేతుల్లోనే ఉన్నాయనే చర్చ ఉంది. కార్లు, పెద్దపెద్ద బంగ్లాలు కలిగి ఉండి నెలకు లక్షల రూపాయలు అద్దెల రూపంలో తీసుకుంటున్న వారు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలతో కోట్లాది రూపాయలు కూడబెట్టుకున్న వారు సైతం రేషన్ కార్డు ద్వారా వివిధ సంక్షేమ పథకాలు పొందుతున్నారు. కోట్లాది రూపాయల ఇండ్లలో ఉంటూ గృహజ్యోతి, మహాలక్ష్మి వంటి స్కీమ్స్‌ను తీసుకుంటున్నారు. అదే సమయంలో కాంట్రాక్టు, ప్రైవేటు ఉద్యోగులు ప్రభుత్వ నిబంధనల వల్ల రేషన్ కార్డ్ పొందలేక అనేక రకాల స్కీమ్స్‌కు దూరమవుతున్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన నిబంధనలు రూపొందించి రేషన్ కార్డులు మంజూరు చేస్తేనే అర్హులకు లాభం జరిగే అవకాశముంది. ఇందుకోసం ముందుగా 'బీపీఎల్' ప్రమాణాలను మార్చాల్సిన అవసరముంది.

#### రిస్క్ తీసుకోక తప్పదు!

ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో ఏడాదికి రూ. లక్షన్నర, పట్టణ ప్రాంతాల్లో ఏడాదికి రూ. రెండు లక్షల లోపు ఆదాయం ఉన్న వారిని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిగా ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఈ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో రూ. 4లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.5 లక్షలుగా పెంచితే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఎల్లో ప్లేట్ కార్లను మినహాయించి వైట్ ప్లేట్ కార్లు కలిగిన వారు, నివాస యోగ్యానికి అదనంగా ఉన్న స్థలాల్లో షట్టర్లు, మడిగీలు వేసి అద్దెలు పొందుతున్న వారు, రూ. 7 లక్షలకు పైగా సంపాదిస్తూ ఐటీ కడుతున్న వారు, ప్రభుత్వ ఉద్యోగుల్లోనూ 7 లక్షలకు పైగా సంపాదిస్తున్న వారి వద్ద రేషన్ కార్డులు ఉంటే వాటిని రద్దు చేసి.. అర్హులకు అందిస్తే బాగుంటుంది. గతంలో రేషన్ కార్డు మంజూరు చేసినప్పుడు రూల్స్ సరిగా వర్తింపజేయలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో అనర్హులకు రేషన్ కార్డులు దక్కాయనే ఆరోపణలు వచ్చాయి. అయితే విమర్శల భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం అనర్హులకు రేషన్ కార్డులను రద్దు చేసే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తుందా అనేది అనుమానంగా ఉంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి రిస్క్ తీసుకోక తప్పని పరిస్థితి ఉంది. అర్హులకు న్యాయం చేయాలంటే కాంగ్రెస్ ఆ మాత్రం ధైర్యం చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## లోక్ సభ స్పీకర్ కు లేఖ రాసిన రాహుల్ గాంధీ



హైదరాబాద్: లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిన్న చేసిన వ్యాఖ్యలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. బీజేపీ, ఆ పార్టీ నేతలు హిందువులే కాదని వారు నిరంతరం హింస, ద్వేషం గురించే ఆలోచిస్తుంటారని రాహుల్ లోక్ సభలో ధ్వజమెత్తారు. అయితే, నిన్నటి రాహుల్ ప్రసంగంలోని చాలా భాగాన్ని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రికార్డుల నుంచి తొలగించారు. దీనిపై రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ప్రసంగంలో తొలగించిన భాగాన్ని రికార్డుల్లో పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. రికార్డుల నుంచి తన ప్రసంగంలో అత్యధిక భాగాన్ని తొలగించడం దిగ్భ్రాంతికి గురిచేస్తోందని పేర్కొన్నారు. తాను ప్రజాస్వామ్య విలువలకు లోబడి చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తీసివేయడం పార్లమెంటరీ సిద్ధాంతాలకు విరుద్ధంగా ఉందని స్పష్టం చేశారు. అంతకుముందు కూడా రాహుల్ మీడియాతో మాట్లాడుతూ, ఇదే అంశాన్ని ప్రస్తావించారు. మోడీ ప్రపంచంలో 'వాస్తవం' అనే అంశానికి తావు లేదని, ఒకవేళ ఆయన ప్రపంచంలో 'వాస్తవం' అనేది ఉంటే తొలగిస్తుంటారని విమర్శించారు. కానీ నిజ జీవితంలో 'వాస్తవం' అనే అంశాన్ని ఎవరూ తొలగించలేరని రాహుల్ ఉద్ఘాటించారు.

## తెలంగాణలోని ఆ జిల్లాకు కొత్త పేరు.. సీఎం కీలక నిర్ణయం



తెలంగాణ రాష్ట్రంలో ఇటీవలే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ప్రజా సంక్షేమంతో పాటు పలు జిల్లాల స్థితిగతులపై ఫోకస్ పెట్టారు సీఎం రేవంత్ రెడ్డి. ఇందులో భాగంగానే తాజాగా రాష్ట్రంలోని ములుగు జిల్లా పేరును మార్చడానికి రెడీ అయ్యారు. ములుగు జిల్లా పేరును 'సమ్మక్క సారలమ్మ ములుగు' జిల్లాగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు సర్కార్ నుంచి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. ములుగు జిల్లాలోని మేడారం గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర నేషనల్ వైడ్ గుర్తింపు తెచ్చుకుంది. గిరిజనుల ఆరాధ్య దేవతగా పూజించబడుతున్న సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి దేశ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జనం తరలి వస్తుంటారు. ప్రతి రెండేళ్లకొకసారి కన్నుల పండగగా సమ్మక్క సారలమ్మ నడుస్తుంది. ఈ జాతరను తెలంగాణ కుంభమేళాగా పిలుస్తుంటారు. అందుకే ములుగు జిల్లాకు సమ్మక్క-సారలమ్మ ములుగు జిల్లాగా పేరు మార్చేందుకు అధికారులు రెడీ అయ్యారు. అయితే ఈ పేరు మార్పునకు అభ్యంతరాలు, సూచనల స్వీకరణకు జిల్లా వ్యాప్తంగా జులై 3న ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించబోతున్నారట. ఈ గ్రామసభల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో లిఖిత పూర్వకంగా తమ అభిప్రాయాలను తెలియపరచవచ్చని ప్రభుత్వ అధికారులు తెలిపారు. వాటిని పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం ప్రకటిస్తుంది. కాగా.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణాలో 10 జిల్లాలు మాత్రమే ఉండగా.. వాటిని 33కు పెంచారు. ఆ తర్వాత అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పలు జిల్లాల పేర్లు కూడా మార్చింది. ప్రముఖ వ్యక్తులు, చారిత్రిక నేపథ్యం ఆధారంగా కొత్త పేర్లు పెట్టారు. ఈ క్రమంలోనే తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ములుగు జిల్లా పేరు మార్పుకు స్వీకారం చుట్టింది.

## బీఆర్ఎస్ హయాంలో పల్లెల ప్రగతికి నెలకు రూ. 275 కోట్లు ఖర్చు పెట్టాం



హైదరాబాద్ : బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పల్లెల ప్రగతికి నెలకు రూ. 275 కోట్లు, ఏడాదికి రూ. 3,330 కోట్లు ఖర్చు పెట్టామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ నిధులన్నింటిని పారిశుద్ధ్య నిర్వహణకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీలకు కేటాయించలేదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. పట్టణాల్లో కూడా మున్సిపాలిటీలకు ఏడాదికి రూ. 1700 కోట్లు ఇచ్చాం. మీరు వచ్చి ఏడు నెలలు అయినా ఏడు పైసలు కూడా ఎందుకు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలనుకుంటున్నారా.. మలేరియా, డెంగీ వంటి వైరల్ ఫివర్ నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు.. బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేశాం. దాదాపు ఈ రెండింటికి గత ఐదేండ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టింది బీఆర్ఎస్. ఏడు నెలల కాలంలో 20 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు కాంగ్రెస్ గవర్నమెంట్. ఇది బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా.. అని హరీశ్‌రావు తెలిపారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు కూడా ఏడు నెలలుగా జీతాలు అందడం లేదు. తక్షణమే పారిశుధ్య కార్మికులతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పోకడ. పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్నారు. తమ ప్రభుత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో అడడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ అనే ఒక కొత్త పోస్టును క్రియేట్ చేశారు. పారిశుద్ధ్య నిర్వహణ, పల్లెల అభివృద్ధి కోసం వారి సేవలను వినియోగించుకున్నాం. ఇప్పుడు ఆ వ్యవస్థను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి. పల్లెలను గాడిన పెట్టండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

## అన్నింటిపై ఆరా తీస్తున్న పవన్ కల్యాణ్..



కాకినాడ జిల్లాలో రెండో రోజు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన కొనసాగుతోంది.. రెండో రోజు పర్యటనలో అన్ని శాఖల సమీక్షలపై ఫోకస్ పెట్టారు పవన్.. కలెక్టరేట్‌లో అన్ని శాఖలపై సమీక్షలు నిర్వమిస్తున్నారు.. పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన పవన్.. గత ఐదేళ్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఏంటని అడిగి తెలుసుకున్నారు.. మహిళా సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలకి అందిన ప్రోత్సాహాలపై ఆరా తీశారు.. పెట్టుబడి నిధి, వడ్డీ రాయితీలు ఎలా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.. ఇక, గ్రామాల్లో ఏ నిష్పత్తిలో నిధులు ఖర్చు పెడుతున్నారని అధికారులను ప్రశ్నించారు పవన్.. పన్నులు వసూలు ఆశించిన స్థాయిలో లేదన్నారు.. త్రాగునీటి కోసం ఎంత ఖర్చు అవుతుందని పవన్ ప్రశ్నించారు.. గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యంపై ఫోకస్ పెట్టాలని.. దానికి ఎలాంటి కార్యాచరణ అవసరం అనేదానిపై సమావేశంలో చర్చించారు. జిల్లా గ్రామీణ నీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో అమలవుతున్న కార్యకలాపాలపై ఆరా తీశారు పవన్.. ఆర్ డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో పీడబ్ల్యూఎస్ పథకాలు అమలు, గ్రామీణ స్థాయిలో మంచినీటి పరీక్షలు, మంచినీటి ట్యాంకుల కో-ఆర్డినేషన్, జలజీవన్ మిషన్ పనులు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రస్తుత పరిస్థితిని అధికారులను అడిగితెలుసుకున్నారు.. మరోవైపు.. అటవీ శాఖ అధికారులు రివ్యూలో పవన్ కీలక వ్యాఖ్యలు చేవారు.. కాకినాడలో మడ అడవులు ధ్వంసం చేస్తున్నా.. అధికారులు ఎందుకు పట్టించుకోలేదు? అని ప్రశ్నించారు. 90 ఎకరాలలో మడ అడవులు ఉంటే 58 ఎకరాలు కొందరు అక్రమార్కులు లేఅవుట్ గా మార్చేస్తే మీకు సంబంధం లేదా? నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను కూడా పాటించరా? అని నిలదీశారు.. అధికారులు ప్రభుత్వం కోసం కాదు ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలని స్పష్టం చేశారు.. కోరింగ అభయారణ్యంలో సారా తయారీ జరుగుతుందని సమాచారం ఉంది.. అసాంఘిక కార్యకలాపాలు జరిగితే జీవరాశులు మనుగడ ఉండదు కదా? అని మండిపడ్డారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. ఇక, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యు ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన సమీక్షా సమావేశాల్లో.. జిల్లా కలెక్టర్షన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులు సమీక్షకు హాజరయ్యారు. శాఖల వారీగా కాకినాడ జిల్లాలో ఉన్న స్థితిగతులను పవన్ కల్యాణ్‌కు అధికారులు వివరిస్తున్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు, పంతం నానాజీ, నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంతి కాలుష్యాన్ని నియంత్రిద్దాం!



ప్రపంచంలోని 75 శాతం పులులు అంటే 3,682 మన భారతదేశంలోనే ఉన్నాయన్న విషయం మనలో ఎంత మందికి తెలుసు నానాటికీ క్షీణిస్తున్న అడవి పులుల సంతతిని పెంచేందుకు కృషి చేస్తున్న మనదేశం ఈ శతాబ్దంలో ప్రపంచంలోనే స్వేచ్ఛా శ్రేణి అడవులలో పులుల జనాభాను అత్యధికంగా సంరక్షించింది అని తెలిస్తే కించిత్ గర్వంగా అనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే 2024 జనవరి 11న మహారాష్ట్ర లోని 'పెంచ్ టైగర్ రిజర్వ్' భారతదేశపు మొట్టమొదటి అంతర్జాతీయ 'డార్క్ స్కై పార్క్‌గా' ఆసియా ఖండంలో ఐదవదిగా గుర్తింపు పొందింది. ఈ విషయాన్ని అమెరికాలోని ఇంటర్నేషనల్ డార్క్-స్కై అసోసియేషన్ (డీఎస్ఏ) ధృవీకరించింది. ఈ ఉద్యానవనం తన పరిధిలో రాత్రిపూట ఆకాశంలో ఉండే సహజ చీకటిని సంరక్షించి కాంతి కాలుష్యాన్ని నివారించడంలో విజయం సాధించడంతో పాటు ఖగోళ శాస్త్ర ఔత్సాహికులకు అత్యంత అనువైన ప్రదేశంగా మార్చిందన్న ఘనతను నమోదు చేసుకుంది. 'పెంచ్' నది ఈ పార్క్ మధ్య నుండి ప్రవహించడం మరో విశేషం. భారతదేశంలోనే అత్యధిక రాయల్ బెంగాల్ పులుల జనాభా కలిగిన పెంచ్ టైగర్ రిజర్వ్ దాని నిర్వహణ, సామర్థ్య పద్ధతులకు ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఇవే కాక ఈ దట్టమైన అడవిలో స్లాత్ ఎలుగుబంటి, నక్క, నీల్గై, అడవి కుక్క మొదలైన క్షీరదాలు, నెమళ్ళు, మాగ్పై రాబిన్, పిన్‌టైల్, డ్రోంగో, యూనియా, మైనా లాంటి 325 జాతులకు చెందిన స్థానిక, వలస పక్షులు కూడా కనిపిస్తాయి. ఇది మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రెండు రాష్ట్రాలలో విస్తరించి ఉండడంతో రెండు రాష్ట్రాలు సంయుక్తంగా దీని నిర్వహణ బాధ్యతను చేపడుతాయి.

### డార్క్ స్కై పార్క్ ప్రాధాన్యత

డార్క్ స్కై పార్క్ అనేది కృత్రిమ కాంతి కాలుష్యాన్ని నిరోధించే పార్క్ లేదా అబ్జర్వేటరీ చుట్టూ రూపొందించబడిన ప్రాంతం. గత దశాబ్ద కాలంగా ప్రపంచవ్యాప్తంగా రాత్రి వేళలలో ఆకాశం ప్రతి సంవత్సరం 10 శాతం అధిక ప్రకాశవంతంగా మారుతోంది. బహిరంగ కృత్రిమ కాంతిని అధికంగా ఉపయోగించడం వలన అది మానవ ఆరోగ్యం, వన్యప్రాణుల ప్రవర్తన, నక్షత్రాలు, ఇతర ఖగోళ వస్తువులను గమనించే మన సామర్థ్యంపై ప్రతికూల ప్రభావితం చూపుతుంది. కాంతి కాలుష్యం ఎక్కువవుతోంది. ఈ సమస్యకు ప్రధాన పరిష్కారాలలో ఒకటి అటువంటి డార్క్ స్కై పార్కుల స్థాపన ద్వారా ఆకాశంలో సహజ చీకటి ఏర్పడే పరిస్థితులను తిరిగి తీసుకురావడం.

### దుష్పరిణామాలు

జనవరి 2019లో అర్బన్ క్లైమేట్ జర్నల్‌లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, 1993 నుండి 2013 మధ్య కాలంలో భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో బహిరంగ ప్రదేశాలలో (అవుట్‌డోర్) ఏర్పాటు చేసే విద్యుత్ దీపాల వలన పరిసరాలు అధిక ప్రకాశవంతంగా మారుతున్నాయి. న్యూఢిల్లీ, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్ లలో ఈ కాలంలో కాంతి కాలుష్యం తారస్థాయికి చేరుకుంది. మితిమీరిన కృత్రిమ కాంతి నిద్రలేమి, ఊబకాయం, మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్లు.. పలు మానసిక రుగ్మతలకు కూడా కారణమవుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కాంతి కాలుష్యం వివిధ జంతువుల సహజ ప్రవర్తన, ప్రత్యేకించి పగలు నిద్రించి రాత్రుళ్లు మెలకువగా ఉండే జంతువులలో వాటి వలస విధానాలు, వేటాడే పద్ధతులు, ఆవాసాల నిర్మాణం లాంటి పలు అంశాలను ప్రభావితం చేయడం ఆందోళన కలిగించే పరిణామం. అందుకే కాంతి కాలుష్యాన్ని వీలైనంత మేర తగ్గించి గగనతల సహజత్వాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు కృషి చేస్తున్నాయి. 1988లో అమెరికాలో స్థాపించబడిన 'ఇంటర్నేషనల్ డార్క్ స్కై అసోసియేషన్' రాత్రిపూట ఆకాశపు సహజత్వాన్ని సంరక్షించడానికి ప్రత్యేక శ్రద్ధతో చురుకుగా పనిచేస్తోంది. ఈ సంస్థ వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం, కాంతి ఉద్గారాలను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్న పార్కులు ఇతర ప్రదేశాలను ధృవీకరించడంతో పాటు, అవసరమైన సలహాలు సూచనలు అందిస్తుంది. యధేచ్ఛగా అడవుల నరికివేత, ప్రపంచవ్యాప్తంగా జనావాసాలు పెరిగి పట్టణీకరణ ఊపందుకోవడం, భూతాపం పెరగడం, ఇబ్బడిముబ్బడిగా శిలాజ ఇంధనాల వాడకంతో వెలువడుతున్న కాలుష్య ఉద్గారాలు, భూగర్భ జలాలు అడుగంటడంతో పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం, జీవవైవిధ్యంలో అనూహ్య మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా నగరాల పరిధి పెరుగుతున్నందున, కాంతి కాలుష్యానికి హద్దంటూ లేకుండా పోతోంది. చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా ఇప్పటికైనా పౌరులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు సమిష్టి కృషితో కాంతి కాలుష్యాన్ని నియంత్రించడానికి, రాత్రిపూట ఆకాశంలో సహజ చీకటిని సంరక్షించడానికి ఉధృతంగా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాజకీయమంతా బిలియనీర్ల చేతుల్లోనే..!



ప్రపంచ దేశాలలో మనది ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థట. కానీ దేశ ప్రజలకు మాత్రం ఇక ఉచితలే గతిగా మిగిలాయి. ఐనా, ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని సాంఘిక సంక్షేమ పథకాలపై చేసే వ్యయం స్థూల జాతీయ ఉత్పత్తిలో కేవలం 1.5% మాత్రమే. ఫలితంగా మానవ అభివృద్ధిలో మన దేశం 191 ప్రపంచ దేశాల్లో 132 వ స్థానంలో ఉంది. మరోవైపు దశాబ్దాలుగా పెరుగుతూ వస్తున్న దేశీయ బిలియనీర్లు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల 18వ లోక్‌సభ ఎన్నికలలో 93 శాతం మంది ఎంపీలు కోటీశ్వరులు ఉన్నారు. మొత్తం 543 మంది ఎంపీలలో 504 మంది కోటీశ్వరులే గెలవడం జరిగింది. అర్థశాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ 1776 లోనే ప్రచురించిన 'వెల్త్ ఆఫ్ నేషన్స్' అనే గ్రంథంలో వ్యాపారస్తులు ప్రభుత్వాలను శాసించకూడదన్నారు. వ్యాపారస్తులను ఆర్థిక వ్యవస్థలను ప్రజలకు ఉపయోగపడే విధంగా చూసే బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి. చైనాలో కమ్యూనిస్టులు వ్యాపారస్తులను ముందుగా అధికారం నుంచి దించేశారు. వ్యాపారస్తులు దేశం వదిలి వెళ్లిపోయారు. తిరిగి వచ్చి చైనా స్టేట్ నియంత్రణకు లోబడి ఉత్పత్తులు కొనసాగించారని మరువరాదు. అందుకే చైనా నేడు పెట్టుబడిదారి దేశాలకు దీటుగా తన ఆర్థిక వ్యవస్థని నిలబెట్టుకుంది. అందుకే అగ్రగామి దేశంగా కూడా ఉంది. ప్రజా ఉపయోగ పెట్టుబడులు చేసేందుకు ప్రయత్నాలు చేయవలసింది ప్రభుత్వాలే..!

### పేదల రాజ్యం కాదు....

ఆర్థిక వృద్ధితో ఆదాయాలు పెరుగుతూ ఉంటాయి. మన దేశ ఆర్థికభివృద్ధిలో ఎవరి ఆదాయాలు పెరుగుతున్నాయి? సంపన్నుల ఆదాయాలా లేదా పేదల ఆదాయాలా? ధనికుల ఆదాయాలు పెరిగే కొలది ఆదాయ అసమానతలు ఎక్కువవుతున్నాయి. అంటే వృద్ధి విధానాలు ధనికులకు ఉపయోగపడే విధంగా రూపకల్పన జరుగుతున్నాయని అర్థం. ఆర్థిక విధానాల రూపకల్పనలో ధనికుల భాగస్వామ్యం మాత్రమే ఉన్నది. ఇది డెమోక్రసీలో ఉండే ఫ్లూటోక్రషి పాలకులు ఫ్లూటోగ్రాట్స్‌గా మారువేషంలో ఉండడం ప్రజలకు తెలియదు. పాలకులు, ప్రభుత్వాలు మన కోసం ఉంటాయని వీరనుకుంటారు. 2023 నీతి ఆయోగ్ ప్రకారం దేశంలో 25 కోట్ల మంది పేదలు ఉన్నారు. మార్చి 2024 వరల్డ్ ఎనీక్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధన సంస్థ వారు పరిశోధన పత్రాన్ని ప్రచురించారు. ఇందులో 1922-2023 మధ్యకాలం భారతదేశంలోని ఆదాయ సంపదల అసమానతలు గురించి వివరంగా తెలియజేశారు. భారతదేశం బిలినియర్ల రాజ్యం వైపుగా పరుగులు తీస్తున్నారని తెలియజేశారు.

### 90 శాతం ఎంపీలు కోటీశ్వరులు..

ఈ ప్రపంచస్థాయి పరిశోధనా పత్రం ప్రకారం భారతదేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం వారు దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6% పొందగలుగుతున్నారు. ఇంకా చెప్పాలంటే 0.1 శాతం ధనికులు మన దేశ జాతీయ ఆదాయంలో 10% పొందుతున్నారు. ఇది ప్రపంచ దేశాల్లోనే ఎక్కువ. ఇక సంపద విషయానికొస్తే 2022-23లో ఒక శాతం ధనికుల దగ్గర 40.1 శాతం సంపద ఉన్నది. అల్పాదాయ వర్గాలైన పేదలు 50%, మధ్యతరగతి వర్గాల వారు 40 శాతం వీరి సంపద క్రమంగా తగ్గిపోతున్నది. పేదలు నిరుపేదలుగాను ధనికులు ధనవంతులుగాను మారుతున్నారు. అందుకే 80 కోట్ల పేద కుటుంబాలకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా ఉచిత రేషన్ బియ్యం ఇస్తున్నారు. ఇది డెమోక్రసీనా లేక ఫ్లూటోక్రసీనా అని అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ అనే సంస్థ సందేహం వెళ్లబుచ్చింది. బీజేపీ నుంచి గెలిచిన 240 మందిలో 227 మంది కోటీశ్వరులు. కాంగ్రెస్‌లో 92 మంది టీడీపీలో 16 మంది జేడీయులో 12 మంది కోటీశ్వరులుగా ఎంపీలుగా గెలిచారు. అంతేకాదు ముఖ్యంగా లోక్‌సభ సభ్యులు కోటీశ్వరులవుతున్నారు. వారి సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉన్నది. 2009లో 315 మంది, 2014లో 443, 2019లో 475, 2024లో 504 మంది కోటీశ్వరులుగా లోక్‌సభలో పెరిగారు. ఇలా పాలకుల ఆదాయాలు, ఆస్తులు గణనీయంగా దేశంలో పెరుగుతున్నాయి. సామాన్యులకు రాజకీయాలలో, మన ప్రజాస్వామ్యంలో చోటు లేదు.

### పెరిగిన బిలియనీర్ల సంఖ్య

దేశంలో డెమోక్రసీని నడిపిస్తున్నది ఫ్లూటోక్రసీ. అందువల్ల ఇక ప్రజలు నిస్సహాయ స్థితిలోకి వెళుతున్నారు. 1990లో సరళీకృత ఆర్థిక విధానాలు చేపట్టినప్పుడు ఇద్దరే ఇద్దరు మన దేశంలో బిలియనీర్లు ఉండగా, వారి సంపద కేవలం 3.2 బిలియన్ డాలర్లు ఉండేది. 2012 నాటికి 46 మంది బిలియనీర్లు వారి సంపద విలువ 176.3 బిలియన్ డాలర్లకు చేరింది. 2023 నాటికి బిలియనీర్ల సంఖ్య 169కి పెరిగింది. వీరి సంపద విలువ 675 బిలియన్ డాలర్లు. నేడు 200 మంది బిలియనీర్లు ఉన్నారు. వీరి సంపద విలువ 954 బిలియన్ డాలర్లు. అంటే 80 లక్షల కోట్ల రూపాయల సంపద బిలియనీర్ల దగ్గర మాత్రమే ఉంది. మన దేశ జాతీయ ఆదాయం ప్రస్తుతం 272 లక్షల కోట్ల రూపాయలు.

### దేశం ప్రజాస్వామ్యానికి తల్లికాదు..

పెట్టుబడులు దేశానికి ఉపయోగపడే విధంగా ఉపాధి ఆదాయాలు కల్పించే విధంగా ఉండాలి. ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదు, పెట్టుబడిదారుడు కాదు. మరి ఆర్థిక విధానాల రూపకల్పన ఎవరు చేస్తారు? వస్తు సేవల ఉత్పత్తి కదా దేశ భవిష్యత్తును నిర్ణయించేది? ప్రజా ఉపయోగ పెట్టుబడులు చేసేందుకు ప్రయత్నాలు చేయవలసింది ప్రభుత్వాలే? పాలకులు మాత్రం బిలియనీర్లను నమ్ముకుని, దేశ సహజ సంపదను వారికి అప్పగించి తద్వారా దేశం అభివృద్ధి జరుగుతుందని, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మేము పాలించే వాళ్లమే కానీ వ్యాపారం చేసే వాళ్లం కాదని బాహాటంగా చెబుతున్నారు. పూర్వకాలంలో రాజుల్లాగా ప్రజలను పాలించేందుకు పూనుకున్నారు. అందుకే మన దేశంలో ఉన్నది డెమోక్రసీ కాదు ఫ్లూటో క్రసి. అందువలన భారతదేశం ప్రజాస్వామ్యానికి తల్లి కాదు... బిడ్డ మాత్రమే.

# డర్టీ ఫ్యూయల్ భూమి మీద మంచును వేగంగా కరిగిస్తున్న ఈ ఆయిల్ ఎంత ప్రమాదకరం



ఆర్కిటిక్ ప్రాంతంలో చాలా ఆయిల్, గ్యాస్ ట్యాంకర్లు హెచ్ఎఫ్ఓ వాడతాయి. వాతావరణానికి తీవ్ర నష్టం కలిగించే, అత్యంత మురికిగా ఉండే ఇంధనంపై విధించిన నిషేధం ఆర్కిటిక్ జలాల్లో అమల్లోకి వచ్చింది. ఇక్కడి జలాల్లో తిరిగే పడవల్లో ఈ ఇంధనాన్ని వాడుతున్నారు. హెవీ ఫ్యూయల్ ఆయిల్ (హెచ్ఎఫ్ఓ) అనే ఈ ఇంధనం తారులాగా, చిక్కగా ఉంటుంది. మిగతా ఇంధనాలతో పోలిస్తే చాలా చౌకగా దొరుకుతుంది. ప్రపంచవ్యాప్తంగా షిప్పింగ్‌లో, ముఖ్యంగా ట్యాంకర్ షిప్పులలో ఈ ఆయిల్‌ను విస్తృతంగా వాడుతున్నారు. హెచ్ఎఫ్ఓ వల్ల ముఖ్యంగా ఆర్కిటిక్ ప్రాంతంలో పర్యావరణానికి బాగా నష్టం జరుగుతోంది. ఇంధనం మండినప్పుడు వెలువడే నల్లరంగు కార్బన్ల వల్ల మంచు వేగంగా కరుగుతోంది. ఈ నిషేధాన్ని పర్యావరణ కార్యకర్తలు స్వాగతించినప్పటికీ, ఇది అమల్లోకి రావడం వల్ల తక్షణ ప్రభావం ఏమీ ఉండదని అభిప్రాయపడ్డారు. దీన్ని అమలు చేయడంలో ఉన్న లొసుగుల కారణంగా 2029 వరకు పెద్ద సంఖ్యలో ఓడలు ఈ ఇంధనాన్ని వాడుకునే అవకాశం ఉందని అంటున్నారు. చమురు శుద్ధిలో ఏర్పడిన వ్యర్థాల నుంచి తయారైన హెచ్ఎఫ్ఓ వల్ల సముద్రాలకు, ముఖ్యంగా ఆర్కిటిక్ ప్రాంతానికి భారీ ముప్పు పొంచి ఉంది. బురదలా మందంగా ఉండే ఈ ఆయిల్ నీళ్లలో ఒలికిపోతే శుభ్రం చేయడం దాదాపు అసాధ్యం. చల్లటి నీళ్లలో ఈ చమురు విచ్ఛిన్నం కాదు. ముద్దల్లాగా నీళ్లలో మునిగిపోయి అవక్షేపంగా మారి పర్యావరణానికి ముప్పుగా మారుతుందని నిపుణులు అంటున్నారు. వాతావరణం విషయానికొస్తే హెచ్ఎఫ్ఓను మరింత ప్రమాదకారిగా భావిస్తున్నారు నిపుణులు. హెచ్ఎఫ్ఓ మండినప్పుడు భూఉష్ణోగ్రతను వేడెక్కించే వాయువును భారీ మొత్తాల్లో విడుదల చేయడమే కాకుండా, బ్లాక్ కార్బన్లను వెదజల్లుతుంది. "ఈ బ్లాక్ కార్బన్లు ఆర్కిటిక్ ప్రాంతంలో రెట్టింపు ఉష్ణోగ్రతలకు కారణమవుతున్నాయి. వాతావరణంలోని వేడిని గ్రహించి, తర్వాత మంచు మీద స్థిరపడి, అది వేగంగా కరిగేలా చేస్తున్నాయి." అని క్లీన్ ఆర్కిటిక్ అలయన్స్ అనే పర్యావరణ కార్యకర్తల బృందానికి చెందిన డాక్టర్ సియాన్ ప్రియర్ చెప్పారు. అంటార్కిటికా ప్రాంతంలో 2011లో ఈ చమురు వాడకం, రవాణాపై నిషేధం విధించారు. ఈ చమురు వాడకంపై నిబంధనలను ఉత్తర జలాల (నార్తర్న్ వాటర్స్) వరకు విస్తరించాలని ఏళ్లుగా పర్యావరణవేత్తలు కృషి చేస్తున్నారు. చివరకు ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్ (ఐఎంఓ)లో పాల్గొనే దేశాలు ఈ నిషేధాన్ని అమలు చేయాలంటూ 2021లో వారు కోరారు. ఆర్కిటిక్ జలాల్లో నిషేధం అమల్లోకి రావడం ఒక ముందడుగేనని అంగీకరించిన పర్యావరణ కార్యకర్తలు, ఈ నిషేధం వల్ల కలిగే ప్రభావాలను పరిమితం చేసే లొసుగులు బోలెడు ఉన్నాయని అంటున్నారు. నిషేధానికి సంబంధించిన నియమాల ప్రకారం, ప్రొటెక్టెట్ ఫ్యూయల్ ట్యాంక్ ఉన్న ఓడలకు దీన్నుంచి మినహాయింపు ఇస్తారు. అంటే, ఆ ఓడల్లో ఈ చమురు వాడుకోవచ్చు. ఆర్కిటిక్ సరిహద్దుల్లో ఉండే దేశాలకు కూడా ఈ మినహాయింపు ఉంటుంది. ఆ దేశాలకు తమ ప్రాదేశిక జలాల్లో ఈ నిషేధం వర్తించదు. ఆ రీజియన్‌లోని ప్రధాన దేశాల్లో ఒకటైన రష్యా, ఉత్తర జలాల్లో 8 వందలకు పైగా ఓడలను నడుపుతోంది. ఈ కొత్త ఐఎంఓ నిబంధనను ఈ ప్రాంతంలోని దేశాలు అమలు చేయడం లేదు. 2029 వరకు ఆయా దేశాలకు ఈ వెసులుబాటు అందుబాటులో ఉంటుంది. ఫలితంగా ఇప్పుడు హెచ్ఎఫ్ఓ వాడుతున్న ఓడల్లో దాదాపు 74 శాతం ఓడలు 2029 వరకు ఇదే చమురును వాడుకునే వీలుంటుందని క్లీన్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంటర్నేషనల్ కౌన్సిల్ అంచనా వేసింది. ఆర్కిటిక్‌లో ఈ చమురును వెలికి తీసే ప్రయత్నాలు పెరగడం వల్ల అక్కడి జలాల్లో హెచ్ఎఫ్ఓ వాడకం స్థాయిలు తగ్గకపోగా, ఇంకా పెరగొచ్చని కొందరు పరిశీలకులు అంటున్నారు. "భారీ స్థాయిలో హెచ్ఎఫ్ఓను చమురు, గ్యాస్ ట్యాంకర్లలో వాడుతున్నారు. రష్యన్ ఆర్కిటిక్ వంటి ప్రాంతాల్లో మరిన్ని గ్యాస్, చమురు ప్రాజెక్టులను చూడబోతున్నాం. అంటే, ఎల్ఎన్‌జీ ట్యాంకర్లు వాడకం పెరగడం వల్ల హెచ్ఎఫ్ఓ వినియోగం కూడా పెరుగుతుంది" అని డబ్ల్యూడబ్ల్యూఎఫ్‌కు చెందిన డాక్టర్ ఎలెనా ట్రేసీ చెప్పారు. ఈ నిషేధాన్ని ఆర్కిటిక్ షిప్పింగ్ దేశాలు, నౌకా పరిశ్రమ సీరియస్‌గా తీసుకోవాలని పర్యావరణ కార్యకర్తలు అంటున్నారు. ఇందుకు నార్వేను ఉదాహరణగా తీసుకోవాలని చెబుతున్నారు. స్వాల్‌బార్డ్ ద్వీపసమూహం చుట్టూ హెచ్ఎఫ్ఓ వాడకంపై నార్వే ప్రభుత్వం పటిష్టంగా నిషేధాన్ని అమలు చేసింది. ఈ మధ్యకాలంలో, ఆ రీజియన్‌లో హెచ్ఎఫ్ఓను వాడిన ఒక ఐరిష్ ఓడను పట్టుకుని రూ.77 లక్షల (93,000 డాలర్లు) జరిమానా విధించింది. ఆర్కిటిక్ రీజియన్‌లోనూ ఈ తరహా చర్యలే తీసుకోవాలని పర్యావరణ కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.